
హైదరాబాద్ వార్త





**వర్షంలో కొనసాగిన శోభాయాత్ర...**
నగరంలోని పలు ప్రాంతాల్లో భారీ వర్షం కురిసింది. చార్మినార్, శాలిబండ, ఫలక్‌నుమా, లాల్‌దర్వాజ, చాంద్రాయణగుట్ట, యాఖత్‌పురా, బహదూర్‌పురా, అఫ్జల్‌గంజ్, మొజంజాహీ మార్కెట్, ట్యాంక్‌బండ్ పరిసర ప్రాంతాల్లో మోస్తరు జల్లులు కురిశాయి. చిరుజల్లుల మధ్య గణేష్ శోభాయత్ర కొనసాగింది. శుక్రవారం భాగ్యనగరంలో పెద్ద ఎత్తున గణేశుడి నిమజ్జనం జరుగుతున్న నేపథ్యంలో వర్షంలోనే గణనాథులు ఊరేగింపు సాగింది. మరోవైపు మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ నిమజ్జన ఏర్పాట్లను పర్యవేక్షిస్తూ ఆయన హుస్సేన్‌సాగర్‌లో బోటులో తిరిగారు.

**వర్షానికి తడిసి కూలిన గణేశ్ విగ్రహం..**
భాగ్యనగరంలో గణేశ్ నిమజ్జనోత్సవం సందర్భంగా అపశృతి చోటు చేసుకుంది. వర్షానికి తడిసి నిమజ్జనానికి వెళ్తున్న గణేశ్ విగ్రహం కూలింది. ఈ ఘటన హిమాయత్‌నగర్‌లో జరిగింది. కర్మన్‌ఘాట్‌లోని టీకేఆర్ కళాశాల వద్ద నవజీవన్ ఫ్రెండ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 20 అడుగుల మట్టి వినాయక విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. ఈ రోజు నిమజ్జనానికి వెళ్తుండగా హిమాయత్‌నగర్ బజాజ్ ఎలక్ట్రానిక్స్ వద్ద విగ్రహం కూలిపోయింది.

# భక్తా.. వెళ్లొస్తా..



వైభవంగా గణేశ్ శోభాయాత్ర

కిక్కిరిసిన ట్యాంక్‌బండ్, ఎన్టీఆర్ మార్గ్

కన్నుల పండువగా నిమజ్జన వేడుకలు

భారీగా తరలివచ్చిన భక్త జనసందోహం

అడుగడుగునా హోరెత్తిన యువజనోత్సాహం

భక్తజన సంద్రమైన సాగరతీరం



భాగ్యనగరం భక్తజనసంద్రమైంది.. జనజాతరై మెరిసింది.. భక్తిభావమై మురిసింది.. హుస్సేన్‌సాగరమై ఉప్పొంగింది..ఉవ్వెత్తున ఎగిసింది.. ఉత్సాహం ఉరకలేసింది.. అలుపెరగని నృత్యమైంది.. అదుపెరగని సందడైంది.. చిన్నాపెద్దా చిందేసింది.. డప్పులతో దరువేసింది.. ఆటైంది.. పాటైంది.. ఆనందాల బాటైంది. ఆహ్లాదానికి నెలవైంది.. ఆధ్యాత్మికతకు కొలువైంది.


పాతబస్తీలో..

**వెరైటీ గణపతులు..** వెరైటీ విగ్రహాలు శోభాయాత్రలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. మూషికవాహనుడై, పద్మనాభుడై, యాదాద్రి ఆలయ అకృతి అలంకృతుడై, తిరుపతి వెంకటేశ్వర దేవస్థానం అలంకరణలో ఏర్పాటు చేసిన మండపాలు, విగ్రహాలు విశేషంగా ఆకట్టుకున్నాయి. మరోవైపు పలు విగ్రహాలను కాషాయ జెండాలు, త్రివర్ణ పతకాలతో అలంకరించారు. వాట్సప్, ఫేస్‌బుక్, ట్విట్టర్, జీమెయిల్ వంటి సోషల్ మీడియాను ప్రతిబింబించే విధంగా చిన్న విగ్రహాలను ప్రత్యేకంగా అలంకరించి తీసుకొచ్చారు. ట్యాంక్‌బండ్, నెక్లెస్‌రోడ్డు ప్రాంతాల్లో యువత సందడి ఎక్కువగా కనిపించింది. మెట్రో రైళ్లు కిటకిటలాడాయి. ఖైరతాబాద్ మెట్రో స్టేషన్ ప్రయాణికుల రాకపోకలతో కిక్కిరిసిపోయింది. నిమజ్జనం సందర్భంగా ట్యాంక్‌బండ్, నెక్లెస్‌రోడ్డు, ఎన్టీఆర మార్గ్‌లో చిరువ్యాపారుల అమ్మకాలు జోరుగా సాగాయి.

హైదరాబాద్, సెప్టెంబరు 9 ప్రభాతవార్త : హుస్సేన్‌సాగర్ తీరం మహాజన హోరమైంది. తొమ్మిది రోజులు పూజలందుకున్న గణనాథుడు వచ్చే ఏడాది మళ్లీ వస్తా అంటూ గంగ ఒడికి చేరుకున్నాడు. శుక్రవారం గణేషుడి నిమజ్జనోత్సవాలకు తరలివచ్చిన భారీ భక్తజన సందోహంతో గ్రేటర్ రహదారులు పోటెత్తాయి. అడుగడుగునా ఆనందదోహ్సహాలు వెల్లువెత్తాయి. 'జై బోలే గణపతి మహారాజ్‌కీ జై' అంటూ భక్తజనులు చేసిన నినాదాలతో ట్యాంక్‌బండ్, నెక్లెస్‌రోడ్డు పరిసరాలు హోరెత్తాయి. నగరంలోని వివిధ ప్రాంతాల నుంచి తరలివచ్చిన వైవిధ్యభరితమైన వినాయక మూర్తులతో శుక్రవారం నాటి నిమజ్జనం వేడుకలు కన్నులపండువగా కనిపించాయి. భక్తజనసంద్రమైంది. భక్తుల కేరింతలతో హోరెత్తింది. జైబోలో గణేష్ మహరాజ్‌కీ జై నినాదాలతో మార్మోగింది. వినాయక నిమజ్జన వేడుకలు శుక్రవారం నగరంలో కనుల పండువగా జరిగాయి. సాయంత్రం 6.50 గంటలకు ఖైరతాబాద్ మహా గణపతి నిమజ్జనోత్సవం ముగిసిన తర్వాత నగరంలోని వివిధ ప్రాంతాల నుంచి వినాయకల విగ్రహాలు ట్యాంక్‌బండ్‌కు వచ్చాయి. వివిధ ప్రాంతాల నుంచి వచ్చే గణనాథులను తిలకించేందుకు భక్తులు పెద్ద ఎత్తున ట్యాంక్‌బండ్‌కు తరలివచ్చారు.దీంతో నగరంలోని అన్ని రహదారులు ట్యాంక్‌బండ్ వైపు మళ్ళాయి. బషీర్‌బాగ్ నుంచి లిబర్టీ, ట్యాంక్‌బండ్, ఎన్టీఆర్ మార్గ్, నెక్లెస్‌రోడ్ ఖైతరాబాద్ ఫ్లైఓవర్ ప్రాంతమంతా కిక్కిరిసిపోయాయి. భజనలు, కీర్తనలు, కోలాటాలతో నగరమంతా ఆధ్యాత్మిక శోభ సంతరించుకుంది. ఆటు ట్యాంక్‌బండ్ వైపు, ఇటు ఎన్టీఆర్ మార్గ్ వైపు ఏర్పాటు చేసిన 32 భారీ క్రేన్‌ల ద్వారా విగ్రహాలను నిమజ్జనం చేశారు. వైవిధ్య భరితమైన విగ్రహాలతో ట్యాంక్‌బండ్ శోభాయమానంగా కనిపించింది. బాలాపూర్ లడ్డూ వేలం ఆలస్యంగా మొదలు కావడంతో పాతబస్తీ నుంచి వచ్చే ప్రధాన యాత్ర కూడా ఆలస్యమైంది. మొత్తంగా ఒకట్రెండు విసాద ఘటనలు మినహా నిమజ్జన వేడుకలు ప్రశాంతంగా ముగిశాయి.

**వెల్లివిరిసిన సంస్కృతి..** ఖైరతాబాద్ మహా గణపతి నిమజ్జన వేడుకలు శుక్రవారం ఉదయం 12.30 గంటలకు ఖైరతాబాద్ నుంచి మొదలై సాయంత్రంలోగా ఎన్టీఆర్ మార్గ్‌లోని 4వ నంబర్ వద్ద పూర్తయ్యాయి. ఖైరతాబాద్, సెన్సేషన్ థియేటర్, రాజ్‌దూత్ చౌరస్తా, తెలుగుతల్లి చౌరస్తాల మీదుగా సాగిన శోభాయాత్రను తలికించేందుకు భక్తులు భార్తీ ఎత్తున తరలివచ్చారు. మహాగణపతి విగ్రహంతో సెల్ఫీ తీసుకొనేందుకు జనం పోటీ పడ్డారు. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ఒగ్గుడోలు, బోనాల ప్రదర్శనలు, కళాకారల ఆటాపాటలతో తెలంగాణ సంస్కృతి వెల్లివిరిసింది. నిమజ్జనం సందర్భంగా భక్తులు పెద్ద ఎత్తున తరలిరావడంతో తోపులాట జరిగింది. రద్దీని నియంత్రించేందుకు ఏర్పాటు చేసిన బారికేడ్‌లు కూలిపోయాయి. బాలాపూర్ లడ్డూ వేలం ఈసారి కొంత ఆలస్యం కావడంతో..అలాగే నిమజ్జనం తరలివెళ్లే సమయంలో నగరవ్యాప్తంగా వర్షం రావడం..శోభాయాత్రలో విగ్రహాల తరలింపు కూడా ఆలస్యమైంది. అబిడ్స్, సుల్తాన్‌బాజర్, లంగర్‌హౌస్, అత్తాపూర్, సికింద్రాబాద్, రామంతాపూర్, అంబర్‌పేట తదితర ప్రాంతాల నుంచి విగ్రహాలు తరలివచ్చాయి. పది అడుగులు ఆపై ఎత్తు ఉన్న విగ్రహాలను ట్యాంక్‌బండ్ వైపు మళ్లించారు. పది ఆడుగుల లోపు విగ్రహాలు ఎన్టీఆర్ మార్గ్, పివి మార్గ్‌లో నిమజ్జనం చేశారు. వీటితో పాటు నగరం శివారుల్లోని జలాశయాల్లో నిమజ్జనం కొనసాగింది.


స్వాగత తోరణాల్లో ఆకట్టుకున్న సాంస్కృతిక కార్యక్రమాలు


బడంగ్‌పేట్ లడ్డూ రూ.12 లక్షలకు వేలంలో లడ్డూను దక్కించుకున్న అందెల శిరీష సందీప్

**ఏ లడ్డూ వేలం ఎంత ధరకు పలికిందంటే..**

బాలాపూర్ లడ్డూ రూ. 24.60 లక్షలు

రాయదుర్గం మై హోం భుజాలో రూ. 20 .50 లక్షలు

బడంగ్‌పేట్ లడ్డూ రూ. 12 లక్షలు

కర్మన్‌ఘాట్‌లోని మాధవరం సెరినిటిలో లడ్డూ రూ. 11.11 లక్షలు

చంపాపేట్ లడ్డూ రూ. 2.50 లక్షలు

కూకట్‌పల్లిలో రూ. 3.90 లక్షలు గత ఏడాది కంటే ఈ సారి వివిధ ప్రాంతాల్లోని గణనాథుల వద్ద లడ్డూలు భారీగా పలికాయి.

## లక్షల్లోనే గణేష్ లడ్డూ

ఏటేటా..పెరుగుతున్న వేలం పాట

రికార్డు ధరకు బాలాపూర్.. ఆ తర్వాత

రాయదుర్గం మై హోం భుజాలో రూ. 20 .50 లక్షలు

హైదరాబాద్, సెప్టెంబర్ 9 ప్రభాతవార్త : గణేష్ నిమజ్జనం సమయం వచ్చిందంటే చాలు అందరి దృష్టి అటు నిమజ్జనం ఇటు లడ్డూల వేలంపైనే పడుతుంది. వైవిధ్యంగా అలంకరణతో ట్యాంక్ బండ్‌కు వచ్చే విగ్రాహాలు మొదలు కొని ఆటా పాటా తీన్మార్ డ్యాన్సులు ఈ నిమజ్జనం ప్రత్యేకతగా చెప్పవచ్చు. చిన్నారులు తమ సొంతంగా తోపుడు బండ్లపై తీసుకువచ్చే గణేషులు మొదలు కొని ఎవరి తాహత కొద్దీ వారు ఆటోలు, ట్రాలీ ఆటోలు, కార్లు లారీల వరకు గణనాథులను ఊరేగింపుగా తీసుకుని వచ్చారు. ఉదయం నుండే అందరి దృష్టీ నగర శివారు బాలాపూర్ గణేష్ లడ్డూ వేలంపైనే పడింది. ప్రతి సంవత్సరం మాదిరిగానే ఈ సారి కూడా పోటా పోటీగా సాగిన వేలంలో బాలాపూర్ గణేష్ ఉత్సవ కమిటి సభ్యుడు వంగేటి లక్ష్మారెడ్డి ఈ లడ్డూను రూ. 24.60 లక్షలకు దక్కించుకున్నారు. బాలాపూర్ ప్రధాన కూడలిలో జరిగిన ఈ వేలంపాట కార్యక్రమానికి రాష్ట్ర మంత్రులు సబితా ఇంద్రారెడ్డి, తలసాని శ్రీనివాస్ యాదవ్, మాజీ ఎంఎల్ఏ తీగల కృష్ణారెడ్డి స్థానిక నేతలు హాజరైనారు. లడ్డూ కోసం ఆరు గురు స్థానికులు, ముగ్గురు స్థానికేతరులు పోటీ పడగా వంగేటి లక్ష్మారెడ్డి ఈ లడ్డూను కైవసం చేసుకున్నారు. గత ఏడాదీ రికార్డు స్థాయికి చేరి రూ. 18.60 లక్షలకు పలికింది. కాగా గచ్చిబౌలి రాయదుర్గం మై హోంలో జరిగిన వేలంలో రూ. 20.50 లక్షలు పలికింది. అత్తాపూర్ పోచమ్మ టెంపుల్ లోని న్యూస్టార్స్ భక్త సమాజ్ లో రూ. 8.11 లక్షలు ధర పలికింది. కిందటి సారి సొంతం చేసుకున్న గుమ్మడి భూపాల్ రెడ్డి అనే వ్యక్తినే ఈ సారి ఈ మొత్తానికి పాట పాడి కైవసం చేసుకున్నారు.

### జంట జలాశయాల రెండు గేట్లు ఎత్తి మూసీలోకి నీటిని వదిలిన అధికారులు

నార్సింగి, సెప్టెంబర్ 9 ప్రభాతవార్త : రాష్ట్ర రాజధాని హైదరాబాద్ మహా నగర శివారుల్లో ఉన్న జంట జలాశయాలలోకి గురు,శుక్రవారాలలో కురిసిన వర్షాలకు భారీగా వరద నీరు వచ్చి చేరింది. దీంతో అధికారులు ఈ రెండు జలాశయాల గేట్లు ఎత్తి మూసీలోకి వరద నీటిని వదిలి పెట్టారు. హిమాయత్ సాగర్ జలాశయం సామర్థ్యం 1763.50అడుగులు కాగా ఇప్పుడు 1762.అడుగుల నీరు వచ్చి చేరింది. ఈ జలాశయంలోకి 600.క్యూసెక్కుల నీరు వచ్చి చేరుతుండగా అధికారులు 2.గేట్లు ఒక ఫీటు మేర ఎత్తి 678.క్యూసెక్కుల నీటిని దిగువకు వదిలి పెడుతున్నారు. అలాగే గండిపేట్ జలాశయంలోకి 500.కూసెక్కుల ఇన్‌ఫ్లో ఉండగా అధికారులు 2.గేట్లను 2.ఫీట్ల మేర ఎత్తి నీటిని దిగువకు వదిలి పెట్టారు. గండిపేట్ జలాశయం పూర్తి సామర్థ్యం 1790.ఫీట్లు కాగా ఇప్పుడు 1788.55కు చేరుకుంది. మూసీ నది పరివాహక ప్రాంత ప్రజలను అప్రమత్తం చేశామని జల మండలి అధికారులు తెలిపారు. వరద నీరు పెరిగితే దిగువకు నీటిని వదిలి పెడ్తామని జల మండలి అధికారులు వివరించారు.

## గంగమ్మ ఒడికి పంచముఖి మహాలక్ష్మీ గణపతి

**7గంటలపాటు సాగిన శోభాయాత్ర.. లక్షలాదిగా హాజరై భక్తులు**

ఖైరతాబాద్, సెప్టెంబరు 9, ప్రభాతవార్త: ఖైరతాబాద్ శ్రీపంచముఖ మహాలక్ష్మీ గణపతి గంగమ్మ ఒడికి చేరాడు. ఎన్టీఆర్ మార్గ్‌లోని క్రేన్ నెంబర్ 4వద్ద ఉత్సవకమిటీ సమక్షంలో నిమస్జనం పూర్తి చేశారు. ప్రత్యేకంగా సిద్దం చేసిన భారీ ట్రాలీపై ఊరేగింపుగా ట్యాంక్‌బండ్‌పైకి తరలించారు. సాయంత్రం 6.58గంటలకు ప్రత్యేక పూజలు అనంతరం ఉత్సవకమిటీ సమక్షంలో నిమజ్జనం చేశారు. మండపం నుంచి ఉదయం 12.25 గంటలకు మొదలైన శోభయాత్ర దాదాపు 7గంటలపాటు కొనసాగింది. ఉదయం 10.30గంటలకు ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం ట్రాలీపైకి ఎక్కించే పనులు ప్రారంభించారు. అయితే అనుకున్న సమయానికంటే కొంచె ఆలస్యంగా యాత్ర మొదలైంది. గురువారం రాత్రంతా వర్షం పడటంతో వెల్డింగ్ పనులను ఆలస్యమయ్యాయి. ఈసారి మట్టి వినాయకుడు కావడంలో చాలా జాగ్రత్తగా పనులు చేశారు. అయితే గురువారం అర్థరాత్రి నుంచే నిర్వాహకులు ఏర్పాట్లు ప్రారంభించారు. 70అడుగుల పొడవు , 11అడుగుల వెడల్పుతో ఉన్న 26టైర్ల ప్రత్యేక వాహనంపైకి మహాగణనాథుడి విగ్రహాన్ని ఎక్కించారు. కదలకుండా ఉండేందుకు వెల్డింగ్ పనులు చేపట్టారు. మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్, ఎమ్మెల్యే దానం నాగేందర్ మండపం వద్ద పూజలు చేసిన అనంతరం శోభయాత్ర ప్రారంభమైంది.

**ఏ సమయానికి ఎక్కడంటే..** ప్రత్యేక పూజల అనంతరం ఉదయం 12.25నిమిషాలకు మండపం నుంచి శోభయాత్ర ప్రారంభమైంది. ఆతర్వాత 2.25నిమిషాలకు లక్డీకపూల్ చౌరస్తాలోని సెన్షేషనల్ థియేటర్ వద్దకు చేరుకోగా .. 2.40కు బిఎస్ఎన్ కార్యాలయం వద్దకు చేరింది. అనంతరం 4.20నిమిషాలకు తెలుగుతల్లి ఫ్లైఓవర్ చౌరస్తాకు చేరుకున్న గణనాథుడు భక్తుల తాడికి ఎక్కువగా ఉండటంతో ఎన్టీఆర్ మార్గ్ చేరుకునే సరికి 5.10 అయ్యింది అక్కడి నుంచి కొద్దిదూరంలో ఉన్న క్రేన్ నెంబర్ 4వద్దకు 5.30కి చేరకున్నాడు. అనంతరం 5.50 నిమిషాలకు సిబ్బంది వెల్డింగ్ పనులు ప్రారంభించగా ..6.15రకు చివరి పూజ జరిగింది. ఆతర్వాత 6.43కు క్రేన్ నుంచి పైకి లేపి నీటిలోకి తీసుకెళ్ళి 6.58 నిమిషాలకు నిమజ్జనం పూర్తి చేశారు.



## ఆద్యంతం.. నిఘా నేత్రం

**కమాండ్ కంట్రోల్ సెంటర్ నుండి శోభాయాత్ర పర్యవేక్షణ**

**ఊరేగింపు మార్గాల్లో వేల కెమెరాల అనుసంధానం**



హైదరాబాద్ సెప్టెంబర్ 9 ప్రభాతవార్త : గణేశ్ నిమజ్జనోత్సవ డేగ కళ్లతో పరిశీలించేలా పోలీసులు గట్టి నిఘా వేశారు. గణేశ్ మంటపాలు వదిలి శోభాయాత్రకు బయలుదేరే ప్రతి గణనాథుడి కదలికలను నిశితంగా పరిశీలించేలా చూశారు. ఇందుకు బంజారాహిల్స్‌లోని కమాండ్ కంట్రోల్ సెంటర్ కేంద్రంగా పోలీసులు నిఘా వేశారు. ట్యాంక్‌బండ్‌పైనా మరో సెంటర్‌ను ఏర్పాటు చేసుకున్న పోలీసులు ట్యాంక్ బండ్ చుట్టూత ఎక్కడ ఎమి జరుగుతోందో నిషితంగా పరిశీలించి పోలీసు సిబ్బందికి సమాచారం అందించారు. బాలాపూర్ గణేష్ నుండి మొదలు కొని ట్యాంక్ బండ్ వరకు ప్రధాన రహదారుల మీదుగా జరిగే శోభాయాత్రను కవర్ చేసేలా నిఘా పెట్టారు. ఊరేగింపు మార్గాలలోనూ వేల వేల కెమెరాలను కమాండ్ కంట్రోల్ సెంటర్‌కు అనుసంధానం చేశారు. ఎక్కడ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా గట్టి చర్యలు తీసుకున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 10 లక్షల సిసి కెమెరాలను పోలీస్ హెడ్ క్వార్టర్స్‌కు అనుసంధానం చేయడం ద్వారా గ్రేటర్ హైదరాబాద్ నుండి పర్యవేక్షించారు. నిమజ్జనం నేపథ్యంలో హైదరాబాద్ నగరంలో 35 వేల మంది పోలీసులతో భారీ బందోబస్తును ఏర్పాటు చేసిన రాష్ట్ర ప్రభుత్వం పాతబస్తీ లాంటి సున్నితమైన ప్రదేశాలపై గట్టి నిఘా పెట్టింది. ట్యాంక్‌బండ్‌పై రాష్ట్ర పోలీసులతో పాటు కేంద్ర బలగాలతో భద్రతాపరమైన చర్యలు తీసుకుంది. ట్యాంక్ బండ్ ఇటు అటు మార్గాలలోనే కేంద్ర బలగాలు , అలాగే డిసాస్టర్ రెస్పాన్స్‌ఫోర్స్ వాహనాలను సిద్ధంగా ఉంచింది. మహిళల భద్రత కోసం కూడా ఈ సందర్భంగా ప్రత్యేక చర్యలు తీసుకున్నారు. ఆకతాయిల ఆటకట్టేలా చూశారు. పలు చొట్ల మఫ్టీలోనూ పోలీసు బలగాలు గస్తీ చేశాయి. ట్యాంక్‌బండ్‌పై మినీ కార్యాలయాన్ని ఏర్పాటు చేసుకున్న పోలీసులతో డిజిపి మహేందర్ రెడ్డి పలు దఫాలుగా మాట్లాడుతూ పలు సూచనలు చేయడం గమనార్హం. గాంధీనగర్ పోలీసులతో పాటు సైఫాబాద్ పోలీసులను ఆయన నిరంతరం మాట్లాడారు. సిటి పోలీస్ కోత్వాల్ సైతం డిజిపి మహేందర్ రెడ్డితో మాట్లాడుతూ నిఘా ఏర్పాట్లు పర్యవేక్షణ చేపట్టిన తీరును డిజిపి మహేందర్ రెడ్డికి వివరిస్తూ కనిపించారు. కాగా రంగారెడ్డి, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలు సహా మొత్తం గ్రేటర్ హైదరాబాద్ లో కెమెరాన్నీ కూడా భద్రతపైనే ఎక్కువ దృష్టి పెట్టించేలా చూసుకోవాలని డిజిపి వారికి సూచించడం గమనార్హం.

## గణనాధుని దర్శించుకోవడం ఆనందంగా ఉంది

**గవర్నర్ తమిళి సై సౌందరాజన్**

మెట్టుగూడ, సెప్టెంబర్ 9 ప్రభాత వార్త: తెలంగాణ ప్రజలందరిని ఐక్యంగా ఉంచే వేడుక గణేష్ నవ రాత్రి ఉత్సవాలు అని తెలంగాణ రాష్ట్ర గవర్నర్ తమిళి సై సౌందరాజన్ పేర్కోన్నారు. సికింద్రాబాద్ మెట్టుగూడ డివిజన్ పరిధిలోని చిలుకలగూడ మున్సిపల్ గ్రౌండ్‌లో కంటెస్టడ్ ఎమ్మెల్యే బండపల్లి సతీష్ ఏర్పాటు చేసిన మహా గణపతిని గవ ర్నర్ తమిళిసై సౌందరాజన్ శుక్రవా రం దర్శించుకొని ప్రత్యేక పూజలో పాల్గొన్నారు. గత కొన్ని సంవత్సరాలుగా గణేష్ ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్న గండపల్లి సతీష్ గౌడ్‌ను ఈ సందర్భంగా ఆమె అభినందించారు. గణనాదుడిని దర్శించుకోవడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. బండపల్లి సతీష్ మాట్లాడుతూ ప్రజా క్షేమం, అభివృద్ది కోసం తాము గణనాధుడికి ప్రత్యేక పూజలు చేయిస్తున్నామని, ఇలా చేయడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. కాగా సాయంత్రం నిర్వహించిన శోభాయాత్రలో సోలాపూర్, పూణే, కర్నాటక బ్యాండ్, సన్నాయిలతో నిర్వహించిన వివిధ సంస్కృతిక కార్యక్రమాలు విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే రాంచందర్ రావు, నాయకులు వెంకటేష్‌గౌడ్, మహేష్, శ్రీనివాస్ చారి, వినయ్, శ్రీనివాస్, ప్రశాంత్‌రెడ్డి, శారదా మల్లేష్, భానుమతి, శివాజి, వంశి, కుషాల్‌తో పాటు వందలాదిగా నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.


మండపంలోని గణనాధుడికి ప్రత్యేక పూజలు చేస్తున్న గవర్నర్ తిమిళి సౌందరాజన్,చిత్రంలో రాంచందర్‌రావు, బండపల్లి సతీష్‌గౌడ్ తదితరులు





వివేకానంద నగర్ రోడ్ నెంబర్ 9లో 46 వేలకు గణేష్ లడ్డు కైవసం చేసుకున్న ఆదినారాయణ, వివినగర్‌లో ఈటీం గణేష్ ఉత్సవ కమిటి లడ్డు వేలం పాటలో రెండు లక్షల 51వేలకు కైవసం చేసుకున్న సనపాల సింహాచలం,





బోయిన్‌పల్లి గణేష్ మండపంలో పూజలు చేస్తున్న ఎమ్మెల్యే సాయన్న, జంపనప్రతాప్ తదితరులు, ప్రసాదం పంపిణీ చేస్తున్న సీతాఫల్‌మండి కార్పొరేటర్ సామలహేమ, లడ్డూను దక్కించుకున్న సిరిగిరి కిరణ్, చిత్రంలో వివిఎస్ఆర్

# వెళ్లిరావయ్యా బొజ్జ గణపయ్యా

### భారీగా ధరలు పలికిన లడ్డూల వేలం పాటలు

**యూసుఫ్‌గూడ..** గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా వివేకానంద నగర్ కాలనీలోని రోడ్ నెంబర్ 9లో యూత్ ఫర్ సేవ వినాయక మండపంలో పెద్ద ఎత్తున పూజలు నిర్వహించారు. నిమర్జనం సందర్భంగా నిర్వహించిన లడ్డు వేలం పాటలో స్థానికులు ఆదినారాయణ రూ.46వేల 116కు కైవసం చేసుకున్నారు. మరో లడ్డును ఆంజనేయులు రూ.24వేల 116కు లడ్డును కైవసం చేసుకున్నారు. అనంతరం నిమజ్జనానికి తరలి వెళ్ళారు. ఈ కార్యక్రమంలో డివిజన్ టిఆర్ఎస్ యువజన విభాగం అధ్యక్షులు దేవిరింటి మస్తాన్‌రెడ్డి, వీరారెడ్డి, జ్ఞానేశ్వర్, అగతముడి రమేష్, సాయి, ఆకాస్, భాను, సతీష్‌రెడ్డి, గణేష్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

**వివేకానంద నగర్ కాలనీలో..** గణేష్ నవరాత్రి ఉత్సవాలలో భాగంగా వివేకానంద నగర్ కాలనీలోని ఈటీం గణేష్ ఉత్సవ కమిటి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన గణేష్ మండపంలో భక్తులు పెద్దసంఖ్యలో పాల్గొని పూజలు నిర్వహించారు. నిమర్జనం సందర్భంగా నిర్వహించిన లడ్డు వేలం పాటలో స్థానికులు ఈటీం కమిటి సభ్యులు సనపాల సింహాచలం రూ.2లక్షల 56వేల 116కు కైవసం చేసుకున్నారు. భక్తులకు పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమం నిర్వహించి మట్టి వినాయకుని స్థానికంగా ఉన్న దేవాలయంలో నిమర్జనాకి తరలివెళ్ళి నిమర్జనం చేశారు. రోనంకి జగన్నాథం, తుంగం శ్రీనివాసరావుతో పాటు స్థానికంగా మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని నిమర్జనం చేశారు.

**మానసిక ప్రశాంతతకు దేవుళ్లను పూజించాలి : ఎమ్మెల్యే సాయన్న**

**కంటోన్మెంట్..** మానసిక ప్రశాంతతకు దేవుళ్లను పూజించాలని భగవంతున్ని వేడుకుంటే కోరుకున్న కోర్కెలు నెరవేరుతాయని కంటోన్మెంట్ ఎమ్మెల్యే జి.సాయన్న తెలిపారు. గురువారం రాత్రి బోయిన్‌పల్లి చౌరస్తాలో రణాప్రతాప్ యువసేన ఆధ్వర్యంలో ప్రతిష్ఠించిన గణేషష్ మండపంలో ఆయన పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జంపనప్రతాప్, మాజీ బోర్డు సభ్యుడు పాండు యాదవ్, అథ్లెటిక్స్ జాతీయ క్రీడాకా రుడు మర్రి లక్ష్మారెడ్డి, టిఆర్ఎస్ నాయకులు నివేదిత పాల్గొన్నారు.

**అన్నిదానాల్లో కన్న అన్నదానం గొప్పది : శ్రీగణేష్**

అన్నిదానాల్లో కన్న అన్నదానం గొప్పదని ఎస్.జి.ఎఫ్ పౌండర్ చైర్మన్, టిఆర్ఎస్ నేత ఎన్.శ్రీగణేష్ తెలిపారు. గణేష్ నవరాత్రులు నిమజ్జనం వేడుకలను పురస్కరించుకొని శుక్రవారం కంటోన్మెంట్‌లోని వివిధ వార్డులలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాలను ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వందలాది మంది భక్తులు పాల్గొన్నారు.

**సాయిగణేష్ దేవాలయంలో 13వ వార్షికోత్సవ వేడుకలు**

**పేట్‌బషీరాబాద్..** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం జీడిమెట్ల డివిజన్ పరిధి సుచిత్రలోని శ్రీశ్రీశ్రీ సాయిగణేష్ దేవాలయం 13వ వార్షికోత్సవం సందర్భంగా ఆలయ కమిటీ చైర్మన్ కొరిమిల సంజీవరెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా సంజీవరెడ్డి మాట్లాడుతూ ఆలయ 13వ వార్షికోత్సవం సందర్భంగా త్వరలో పాలరాతితో ఆలయ నిర్మాణాన్ని చేపట్టడా నికి పూనుకున్నామన్నారు. కావున భక్తులు తమకు తోచిన విధంగా వస్తు రూపంలో కానీ ధన సహాయ రూపంలో కానీ విరాళాలు అందించి ఆలయ నిర్మాణంలో పాలుపం చుకొని స్వామివారి కృపకు పాత్రులు కావాలని కోరారు.

**వినాయక మండపాలను దర్శించిన కె.పి విశాల్‌గౌడ్**

**పేట్‌బషీరాబాద్..** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం జీడిమెట్ల డివిజన్ పరిధి కుత్బుల్లాపూర్ గ్రామంలో ఏర్పాటు చేసిన వినాయక మండపాలను శుక్రవారం యువనేస్తం ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు కె.పి విశాల్‌గౌడ్ దర్శించి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం మండపాల వద్ద ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎ.ఎన్.మూర్తి, ఆర్.ప్రభాకర్, ఎన్.రాజు, పరమేశ్వర్, రంజిత్, మురళి, పి.ఆర్.నాయుడు, విల్సన్, రాజేష్, కోటేశ్వర్‌రావు, పి.రాజు తదితరులు పాల్గొన్నారు.

**ప్రశాంతంగా వినాయక నిమజ్జనం జరుపుకోవాలి**

**సికింద్రాబాద్..** వినాయకులను నిమజ్జనం చేయడం కోసం వెళ్లె యువకులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సీతాఫల్‌మండి డివిజన్ కార్పొరేటర్ సామలహేమ సూచించారు. శుక్రవారం వినాయక నిమజ్జన సందర్భంగా మైలార్‌గడ్డలో ఊరేగింపుగా వస్తున్న వినాయకులకు ఘన స్వాగతం పలుకుతూ భక్తులకు ప్రసాదం పంపిణి జరిపారు. దాదాపు 20 సంవత్సరాలుగా జరుపుతున్న ప్రసాదం పంపిణీని ఈయేడు కూడా జరిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వినాయక నిమజ్జనం కోసం ట్యాంక్‌బండ్ వెళుతున్నవారు అప్రమత్తంగా ఉండాలన్నారు. ముఖ్యంగా బ్యాండ్ మేళాలతో వెలుతూ నృత్యాలు చేసేవారు కొందరు మద్యం సేవించి ఉంటున్నారని, అలాగే భారీ వాహనాల డ్రైవర్‌లు కూడా మద్యం మత్తులో ఉంటున్నట్లు తెసుస్తోందన్నారు. హాడావిడిలో వాహన డ్రైవర్‌లు గ్రహించుకోకపోవడం వల్ల కొన్నిసార్లు ఆక్సిడెంట్‌లు జరిగి ప్రాణాలు పోయిన సంఘటనలు ఉన్నాయన్నారు. అందుకని ఎవరికి వారు అత్యంత జాగ్రత్తగా ఉండడం అవసరమన్నారు.

**రూ.99వేలకు లడ్డూను దక్కించుకున్న సిరిగిరి కిరణ్**

**చిక్కడపల్లి..** బాగ్‌లింగంపల్లి నైబర్‌హుడ్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించి లడ్డూవేలంలో అసోసియేషన్ అధ్యక్షుడు, టిఆర్ఎస్ సీనియర్ నేత సిరిగిరి కిరణ్ రూ.99వేలకు లడ్డును దక్కించుకున్నారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా టిఆర్ఎస్ రాష్ట్ర నేత వి.శ్రీనివాస్‌రెడ్డి హాజరై లడ్డూను దక్కించుకున్న సిరిగిరి కిరణ్‌ను సత్కరించారు. కార్యక్రమంలో పార్టీ సీనియర్ నేతలు సిరిగిరి శ్యామ్, సత్యనారాయణ, అరుణ్, వెంకటేశ్, అమిత్, రాజేశ్ పాల్గొన్నారు.

**గణపతి మండపాన్ని సందర్శించిన కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి**

**చిక్కడపల్లి..** గణపతి నవరాత్రోత్సవాల సందర్భంగా శుక్రవారం బాగ్‌లింగంపల్లిలో ఏర్పాటు చేసిన గణపతి మండపాన్ని కేంద్ర పర్యాటక సాంస్కృతిక, ఈశాన్య రాష్ట్రాల వ్యవహారాల శాఖ మంత్రి జి.కిషన్‌రెడ్డి శుక్రవారం హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిజెపి ఇండస్ట్రియల్ విభాగం రాష్ట్ర కన్వీనర్ సి.పార్తసారథి, పి.జైపాల్‌రెడ్డి, రవీందర్‌రెడ్డి, ఉడుతల బాలకృష్ణగౌడ్ తదితతరులు పాల్గొన్నారు.

**గాంధీనగర్‌లో పూజలు..** గాంధీనగర్‌లో శాంతియువజన సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణపతి మండపాన్ని స్థానిక కార్పొరేటర్ ఎ.పావనీ వినయ్‌కుమార్‌తో కలిసి కేంద్ర మంత్రి జి.కిషన్‌రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి ముషీరాబాద్ నియోజకవర్గం కన్వీనర్ ఎ.వినయ్ కుమార్, బిజెపి నేతలు నరేందర్, ప్రఫుల్‌రాంరెడ్డి, సత్తిరెడ్డి, నర్సింగరావు, మండపం నిర్వాహకులు తరుణ్, బస్తీ నాయకులు పెంటయ్య, రాజు, గణేష్ పాల్గొన్నారు.



గణనాథుని ఊరేగింపులో పాల్గొన్న ప్రముఖులు.



**రూ.1.20లక్షలకు లడ్డూను గెలుచుకున్న సాయిచాణక్యరెడ్డి**

గాందీనగర్ డివిజన్‌లో గాంధీనగర్ యువజన సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక లడ్డూ వేలంలో స్థానిక టిఆర్ఎస్ నేత సాయిచాణక్యరెడ్డి రూ.1.20 లక్షలకు గెలుచుకున్నాడు. కార్యక్రమంలో ప్రవీన్‌చంద్ర, జానకీసుధాకర్, శివాజీ, మండపం నిర్వాహకులు అరుణ్‌కుమార్, మధు, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

**హనుమాన్ దేవాలయం నుంచి**

**హైదరాబాద్..** బుర్జుగల్లిలోని హనుమాన్ దేవాలయం నుంచి వినాయకసాగర్‌కు భయలు దేరిన గణనాథుని ఊరేగింపు జరిగింది. ఈ కార్యక్రమంలో బాగ్‌అంబర్‌పేట కార్పోరేటర్ పద్మావెంకట్‌రెడ్డి, మాజీ కార్పోరేటర్ పద్మావతిడిపిరెడ్డి, దేవస్థాన సేవా సమితి సభ్యులు చంద్రశేఖర్ గౌడ్, మొర శ్రీరాములుముదిరాజ్, గడ్డం శ్రీధర్‌గౌడ్, చెంగలి సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

**అడుగడున అల్పహారం, మంచినీరు పంపిణి**

**సైఫాబాద్..** వివిధ ప్రాంతాలను వినాయకసాగర్‌కు తరలి వెళుతున్న లక్షలాది మంది భక్తులకు రోడ్డుకు ఇరువైపుల వివిధ స్వచ్ఛంద సంస్థలు అల్పాహారం, జలమండలి మంచినీరు పంపిణి చేశాయి. బషీర్‌బాగ్, నిజాం కళాశాల, బషీర్‌బాగ్ చౌరస్తా, లిబర్టి, అంబేద్క రనగర్ తదితర ప్రాంతాలలో స్వచ్ఛంధ సంస్థలు పులిహార, చపాతి, ఉప్మా, రొట్టెలు, స్వీట్లు, శనగలు తదితర ఆహార పదార్థాలను పంపిణి చేశారు. జలమండలి సిబ్బంది పెద్ద ఎత్తున మంచినీరు, ప్యాకెట్లును పంపిణి చేసింది. బషీర్‌బాగ్‌లో గత 27 సంవత్సరాలుగా భక్తులకు పులిహార, మంచినీటిని పంపిణి చేస్తున్నామని సిల్‌వాలా బ్రమ్మణ సమాజ్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు భగవాన్‌లాల్‌వ్యాస్, రామేశ్వర్‌లాల్ తెలిపారు.

## స్విగ్గీ డెలివరీ బాయ్‌తో కస్టమర్ ఘర్షణ

### పరస్పరం కత్తితో దాడి - ఇరువురికి గాయాలు

గచ్చిబౌలి, సెప్టెంబరు 9 ప్రభాతవార్త : ఆర్డర్ చేసిన ఆహారం ఆలస్యంగా తీసుకువచ్చావంటూ ఓ కస్టమర్‌కు, స్విగ్గి డెలివరీ బాయ్‌కి మధ్య చోటుచేసుకున్న వివాదం చివరికి కత్తితో దాడి చేసుకునే వరకు వెళ్లింది. ఈ దాడిలో ఆహారం ఆర్డర్ చేసిన కస్టమర్‌తో పాటు డెలివరీ బాయ్‌లకు గాయాలు కాగా ఇద్దరిని చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. గచ్చిబౌలి పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకున్న ఈ సంఘటనకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి.. గచ్చిబౌలి ఐటి కారి డార్ పరిధిలోని నానక్‌రాంగూడ గోల్ఫ్ ఎడ్జ్ అపార్టుమెంటులో నివాసం ఉండే శివప్రసాద్ ఓ హోటల్‌లో చెఫ్‌గా పని చేస్తున్నాడు. కాగా గురువారం సాయంత్రం శివప్రసాద్ స్విగ్గి యాప్‌లో ఆహారం ఆర్డర్ పెట్టాడు. ఆహారాన్ని డెలివరీ బాయ్ సాయంత్రం 6 గంటలకు శివప్రసాద్ నివాసానికి తీసుకురాగా, ఆలస్యంగా ఆర్డర్ తీసుకువచ్చావంటూ ఇద్దరి మధ్య గోడవ జరిగింది. ఇరువురు ఒకరిని ఒకరు తిట్టుకోగా, శివప్రసాద్ తన వంటింట్లో ఉన్న కత్తిని తీసుకువచ్చి డెలివరీ బాయ్ మీద దాడికి పాల్పడ్డాడు. డెలివరీ బాయ్ చేతికి గాయం కాగా, శివప్రసాద్ చేతిలో ఉన్న కత్తిని లాక్కున్న డెలివరీ బాయ్ అదే కత్తితో శివప్రసాద్ మీద దాడి చేశాడు.

ఈ దాడిలో శివప్రసాద్ ముక్కు, మెడ మీద తీవ్ర గాయాలు అయ్యాయి. స్థానికులు గమనించి పోలీసులకు సమాచారం అం దించగా, ఇరువురిని చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలిం చారు. కాగా ఇరువర్గాల పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న గచ్చిబౌలి పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

## హాస్టల్ విద్యార్థులు చనిపోకుండా ప్రాణాలను కాపాడాలి


### సిఎం కెసిఆర్‌కు లేఖ రాసిన ఆర్.కృష్ణయ్య

సైఫాబాద్, సెప్టెంబరు 9 ప్రభాతవార్త: ఎస్సీ, ఎస్టీ, బిసి హాస్టళ్ళు, గురకుల పాఠశాలలో విద్యార్థులు అనారోగ్యానికి గురై చనిపోతున్నారని రాజ్యసభ సభ్యుడు, జాతీయ బిసి సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్య ఆందోళన వ్యక్తం చేశారు. విష జర్వాలతో అనారోగ్యంతో ఒకవైపు, నాసిరకం ఆహారంతో మరొకవైపు విద్యార్థులు చనిపోతున్నారని దీంతో విద్యార్థులు హాస్టళ్ళలో చేరాలంటే భయపడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయంలో ముఖ్యమంత్రి కెసిఆర్ జోక్యం చేసుకుని ఒక ఉన్నతస్థాయి కమిటి వేసి హాస్టళ్ళు, గురుకుల పాఠశాలల సమస్యలు పరిష్కరిండానికి తగు చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ మేరకు శుక్రవారం నాడిక్కడ ఆయన సిఎంకు ఒక లేఖ రాశారు. ఆదిలాబాద్, కరీంనగర్, నిజామాబాద్, ఖమ్మం, వరంగల్, జిల్లాల్లో రోజుకొకరు చొప్పున విద్యార్థులు చనిపోతున్నారని, వందల సంఖ్యలో ఫుడ్ పాయిజన్‌కు, విష జ్వరాలకు గురై ఆసుపత్రులలో చేరుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ పరిస్థితులను సరిదిద్దడానికి సిఎం సత్వరమే చర్యలు తీసుకోవాలని లేకపోతే పరిస్థితి మరింతగా దిగజారే ప్రమాదం ఉందని ఆర్.కృష్ణయ్య చెప్పారు. ఐదేళ్లనాటి ధరల ప్రకారం నిర్ణయించిన మెస్ చార్జీలు, స్కాలర్‌షిప్‌లు నేటికి కొనసాగుతున్నాయని, ఇటీవల నిత్యావసర వస్తువులు, నూనెలు, పప్పులు, కూరగాయలు అన్ని నిత్యావసర వస్తువుల ధరలు రెండు, మూడు రెట్లు పెరిగాయని ఇలా పెరగడంలో హాస్టల్, గురుకుల పాఠశాల విద్యార్థులకు నాసిరకం ఆహారం పెడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. నాసిరకం ఆహారం వల్లనే విద్యార్థులు అనారోగ్యానికి గురవుతున్నారని విద్యార్థులకు అన్ని రకాల సౌకర్యాలు కల్పించాలన్న ఆలోచన లేకపోవడం దుర్మార్గమన్నారు. తక్షణమే ప్రస్తుతం ఉన్న మెస్ చార్జీలను పెరిగిన ధరలకు అనుగుణంగా పెంచాలని డిమాండ్ చేశారు. అలాగే విద్యార్థుల మరణాలను తక్షణమే అరికట్టాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమం చేపడతామని ఆర్.కృష్ణయ్య హెచ్చరించారు.

## భర్త వేధింపులతో గృహిణి మృతి



కుషాయిగూడ, సెప్టెంబర్ 9, ప్రభాతవార్త.. మద్యానికి బానిసై కుటుంబాన్ని వేధింపుల పాలు చేస్తున్న కారణంగా మానసిక వేదనకు గురి అయ్యి ఓ గృహిణి ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన కుషాయిగూడ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. చర్లపల్లిలో నివాసముండే ఎర్రం శెట్టి శ్రీమన్నారాయణ కొన్ని సంవత్సరాల క్రితం ఎర్రం శెట్టి సుష్మతో వివాహం చేసుకొని ఇద్దరి పిల్లలతో కలిసి సహజీవనం చేస్తున్నాను. కాగా ఎర్రంశెట్టి శ్రీమన్నారాయణ గత కొంత కాలంగా మద్యానికి బానిసై ప్రతిరోజు మద్యం సేవించి రోడ్ల వెంట పడిపోతూ కాలనీలో సైతం ఇబ్బందులకు గురిచేస్తుండడంతో మానసిక వేదనకు గురి అయిన గృహిణి ఎర్రంశెట్టి సునీత ఇంట్లో ఫ్యానుకు ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడింది. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.



ప్రసాదాలు పంపిణి చేస్తున్నవాసు గ్రూపు అధినేతలు బెజ్గామ్‌శ్రీనివాస్, రమేష్‌లు

## ప్రజా కవి కాళోజికి నివాళ్లు



కాళోజి నారాయణ చిత్రపటానికి నివాళులు అర్పిస్తున్న మేయర్ కొలన్ నీలాగోపాల్‌రెడ్డి

నిజాంపేట్, సెప్టెంబర్9 ప్రభాతవార్త: కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో శుక్రవారం ప్రజాకవి కాళోజి నారాయణ జయంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాల వేసి మేయర్ కొలన్ నీలాగోపాల్‌రెడ్డి నివాళులు అర్పించారు. నివాళులు అర్పించిన వారిలో డిప్యూటీ మేయర్ ధన్‌రాజ్‌యాదవ్, కమిషనర్ వంశీకృష్ణ, కార్పొరేటర్లు రాజేశ్వరి, సురేష్ రెడ్డి, కాసాని సుధాకర్, శ్రీరాములు, మార్తా వాణి, ఎన్ఎంసీ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## రాబోయే ఎన్నికల్లో ప్రతిపక్షాలకు ఓటుతో బుద్ధిచెప్పాలి



లబ్ధిదారుడికి ఆసరా ఫించన్ కార్డును అందజేస్తున్న ఎమ్మెల్యే కెపి వివేకానంద్

పేట్‌బషీరాబాద్, సెప్టెంబర్ 9 ప్రభాత వార్త: కుత్బుల్లాపూర్ నియోజకవర్గం జీడిమెట్ల డివిజన్‌కు చెందిన 1,061 మంది లబ్ధిదారులకు శుక్రవారం ఆసరా ఫించన్ కార్డులను ఎమ్మెల్యే కెపి వివేకానంద్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దేశంలో సంక్షేమ పథకాల అమలులో తెలంగాణ ప్రభుత్వం మొదటి స్థానంలో ఉందన్నారు. ప్రజలకు ఇచ్చిన మాటను సీఎం కేసీఆర్ నిలబెట్టుకున్నారన్నారు. వృద్ధులు, వికలాంగులు, వితంతువులు, ఒంటరి మహిళలు, బీడీ, నేత, గీత కార్మికులు, ఫైలేరియా, బోధకాలు, హెచ్ఐవీ రోగులకు తదితరులకు రూ.2,016ఫించన్లు ఇస్తున్న ఘనత తెలంగాణ ప్రభుత్వందే అన్నారు. దివ్యాంగులకు నెలకు రూ.3,016 ఫించన్ అందిస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ అన్నారు. అన్ని వర్గాల ప్రజల సంక్షేమమే తెలంగాణ ప్రభుత్వ లక్ష్యమని, రాబోయే ఎన్నికల్లో ప్రతిపక్ష పార్టీలకు ఓటు బుద్ధిచెప్పాలన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ టీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, లబ్దిదారులు పాల్గొన్నారు.

## వీఎన్ఆర్‌వీజేఐఈటీలో ముగిసిన తెలుగు సాహితీ మహోత్సవాలు

నిజాంపేట్, సెప్టెంబర్ 9 ప్రభాతవార్త: వివిఎన్ఆర్ విజ్ఞాన్‌జ్యోతి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ కళాశాలలో తెలుగు, తెలంగాణ భాషాదినోత్సవాలను పురస్కరించుకొని 'అక్షర' పేరిట తెలుగు సాహితీ మహోత్సవాలను 9రోజుల పాటు నిర్వహించారు. ఈ మహోత్సవాలకు 'యే జూడ్' సంస్థ వ్యవస్థాపకుడు అజయ్ హనుమంతు, రచయిత, ద్రవిడ విశ్వవిద్యాలయం ఆచార్యులు డాక్టర్ పులికొండ సుబ్బాచారి ముఖ్య అతిధులు పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిధులు మాట్లాడుతూ తెలుగు భాష మాత్రమే కాదు తెలుగు ఒక జీవనశైలి అని వారి అభిప్రాయాన్ని వెల్లడించారు. తెలుగు భాషలో ఇంజనీరింగ్ విద్యను సుసాధ్యం చేసే ప్రయత్నాలు చేపట్టాలని సూచించారు. ఈ మహోత్సవంలో సాహిత్యానికి సంబంధించిన పోటీలే కాకుండా తెలుగు వంటలు, డిజిటల్ సాంకేతిక యుగంలో తెలుగు స్థానాన్ని మెరుగుపరచడానికి తెలుగువికీ, తెలుగు కోరా సంస్థలు స్వచ్ఛంద కార్యకర్తల ఆధ్వ ర్యంలో కార్యాచరణ రచించామని అధ్యాపక సమన్వయకర్త పోపూరి సురేష్‌బాబు తెలిపారు. అవిజ్ఞాన జ్యోతి సంస్థ ప్రధాన క్యాదర్శి జె.ఎస్.రావు, అధ్యక్షుడు దగ్గుబాటి సురేష్, కళాశాల సిబ్బంది, విద్యార్థుల సహాకారంతో 'అక్షర'22ను విజయవంతంగా నిర్వహించామన్నారు.

## నేడు 'వర్షోత్సవం' సంగీత కార్యక్రమం



సమావేశంలో మాట్లాడుతున్న సంజీవ్ ఝా

సైఫాబాద్, సెప్టెంబరు 9 ప్రభాతవార్త: హిందూస్థానీ శాస్త్రీయ సంగీతం యొక్క అత్యంత పురాతన శైలీ అయిన ధృపధ దశాబ్ధం పూర్తి చేసుకున్న సందర్భాన్ని పురస్కరించుకుని ధృవ్‌పథ్ గురుకులం ఫౌండేషన్, ఎల్‌వి ప్రసాద్ ఐ ఇనిస్టిట్యూట్ సంయుక్త ఆధ్వర్యంలో శనివారం 'వర్షోత్సవం' సంగీత కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని ధృవ్‌పథ్ వ్యవస్థాపకుడు విజయరామన్, సంజీవ్ ఝా, మనీష్‌కుమార్ తెలిపారు. శుక్రవారం ఎన్ఎస్ఎస్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ శనివారం సాయంత్రం ఆరున్నర గంటల నుంచి రాత్రి ఎనిమిదిన్నర గంటల వరకు ఎల్.వి.ప్రసాద్ ఐ హాస్పటల్ ఆడిటోరియంలో ఈ వర్షోత్సవం సంగీత విభావరి జరుగుతుందన్నారు. వర్షాకాలంలో భారీగా కురుస్తున్న వర్షాలు శాంతించాలని కోరుతూ ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. హిందూస్థానీలో వర్ష ఋతువుపై ఎన్నో రాగాలు ఉన్నాయన్నారు. సంగీత ప్రియులు ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని వారు కోరారు. ఈ సమావేశంలో జ్ఞానేశ్వర్‌దేశ్‌ముఖ్ పాల్గొన్నారు.

## నినాదాలతో దద్దరిల్లిన బషీర్‌బాగ్

సైఫాబాద్, సెప్టెంబరు 9 ప్రభాతవార్త: మేళ, తాళాలతో, డప్పు వాయిద్యాలు, డ్యాన్సులు, భక్తిగీతాలు, నినాదాల నడుమ వేలాది వినాయక విగ్రహాలు శుక్రవారం బషీర్‌బాగ్ మీదగా వినాయకసాగర్ వరకు తరలి వెళ్ళాయి. వినాయకచవితి నాటి నుంచి నేటి వరకు అత్యంత భక్తి శ్రద్ధలతో శ్రీవిఘ్నేశ్వరుడిని పూజించిన భక్తులు వివిధ ప్రాంతాలలోని వినాయక మండపాలను అందంగా అలంకరించి వర్షాన్ని సైతం లేక్కచేయకుండా వినాయకసాగర్‌కు తరలించారు. 3 అడుగుల ఎత్తుగల విగ్రహాల నుంచి 30 అడుగుల ఎత్తుగల విగ్రహాలు తరలివచ్చాయి.

### శ్యామ్‌బాబా మందిరాన్ని దర్శించుకున్న అస్సాం సిఎం




కాచిగూడ శ్యామ్‌బాబా మందిరంలో పూజలు నిర్వహిస్తున్న కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, అస్సాం సిఎం హేమంత్ బిస్వాశర్మ

హైదరాబాద్ సెప్టెంబర్ 9 ప్రభాతవార్త : వినాయక నిమజ్జన వేడుకలలో పాల్గొనడానికి నగరానికి వచ్చిన అస్సాం సిఎం హేమంత్ బిస్వాశర్మ కాచిగూడ వీరన్నగుట్టలోని శ్యామ్ బాబా మందిరాన్ని దర్శించుకున్నారు. శుక్రవారం మధ్యాహ్నం కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డితో కలిసి ఆలయానికి వచ్చిన అస్సాం సిఎం హేమంత్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్యామ్ మందిర్ సేవా సమితి ప్రతినిధులు ఘనంగా స్వాగతం పలికారు. శ్యామ్‌బాబాతో పాటు ఆలయ ప్రాంగణంలో కొలువు దీరిన గణనాథుడిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో కంచికామ కోఠి పీఠం ధర్మాధికారి జయశంకర్ బాలగోపాల్, శ్యామ్ మందిర్ సేవా సమితి కార్యదర్శి ఇంద్ర కరణ్ అగర్వాల్ రామ్‌దేవ్ అగర్వాల్ , రాజు విగ్, కాచిగూడ కార్పొరేటర్ కన్నె ఉమాదేవి, ఆలయ పూజారి వరద రాజులు తదితరులు పాల్గొన్నారు.

## అట్టహాసంగా మంత్రి జన్మదిన వేడుకలు

### తెలంగాణ ప్రజలు ఎల్లప్పుడు సుఖసంతోషాలతో జీవించాలి : మంత్రి మల్లారెడ్డి



కార్మిక మంత్రి మల్లారెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తున్న టిఆర్ఎస్ శ్రేణులు మర్రి రాజశేఖర్‌రెడ్డి, జక్కుల మహేశ్వర్‌రెడ్డి తదితరులు

కంటోన్మెంట్, సెప్టెంబర్ 9 ప్రభాతవార్త: తెలంగాణ ప్రజలు ఎల్లప్పుడు సుఖసంతోషాలతో జీవించాలని, తెలంగాణ రాష్ట్రం దేశంలోనే నెంబర్‌వన్ స్థానంలో అభివృద్ధి చెందాలని రాష్ట్ర కార్మిక మంత్రి చామకూర మల్లారెడ్డి తెలిపారు. శుక్రవారం కంటోన్మెంట్ న్యూ బోయిన్‌పల్లి మల్లారెడ్డి ఫంక్షన్ హాల్‌లో మంత్రి మల్లారెడ్డి జన్మదిన వేడుకలు అట్టహాసంగా జరిగాయి. మల్కాజిగిరి పార్లమెంట్ టిఆ రఎస్ ఇన్‌ఛార్జి మర్రి రాజశేఖర్‌రెడ్డి, కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జక్కుల మహేశ్వర్‌రెడ్డి, మాజీ బోర్డు సభ్యులు పాండు యాదవ్, ప్రభాకర్, నళిని కిరణ్, లోకనాథం, శ్యామ్, బోయిన్‌పల్లి మార్కెట్ మాజీ చైర్మన్ టీ.ఎన్.శ్రీధర్ శ్రీనివాస్, టిఆ రఎస్ నాయకులు ముప్పిడి మధుకర్, టింకూగౌడ్, వినోద్, పెద్దాల ననరి సంహ్మాయాదవ్, అజయ్ యాదవ్‌లతో పాటు వందలాది మంది టిఆ రఎస్ కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి మంత్రి మల్లారెడ్డికి శాలువకప్పి పూలమాలలతో ఘనంగా సత్కరించారు.

## గుండెపోటుతో సిటీ సివిల్ కోర్టు బార్ అసోసియేషన్ అధ్యక్షుడు మృతి



శ్రీనివాస్ చారి (ఫైల్ ఫోటో)

కంటోన్మెంట్, సెప్టెంబర్ 9 ప్రభాతవార్త: సికింద్రాబాద్ సిటీ సివిల్ కోర్టు బార్ అసోసియేషన్ అధ్యక్షుడు, ప్రముఖ న్యాయవాధి కంజెర్ల శ్రీనివాస్‌చారి శుక్రవారం గుండెపోటుతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న సికింద్రాబాద్ సిటీ సివిల్ కోర్టు న్యాయవాధులు, బార్ అసోసియేషన్ ప్రతిని ధులు మంద మురళీ, విజయలక్ష్మి, జగన్ మోహన్ ముదిరాజ్, అనంద్, వేణుగోపాల్, మురళీలు, శ్రీనివాస్ చారి బౌతిఖాయంపై శ్రద్ధాం జలి ఘటించి ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు.

## కారు ఢీకొని భర్త మృతి, భార్యకు గాయాలు

హయత్‌నగర్, సెప్టెంబరు 9 ప్రభాతవార్తః రోడ్డుపక్కన బస్సుకోసం నిలిచి ఉన్న భార్య, భర్తలను కారు ఢీకొన్న సంఘటనలో భర్త మృతిచెందగా.. గాయపడిన భార్య ఆసుపత్రిలో చికిత్స పొందుతోంది. హయత్‌నగర్ పోలీస్టేషన్ పరిధిలో జరిగిన సంఘటనకు సంబంధించిన వివరాలు పోలీసుల కథనం ప్రకారం.. హయత్‌నగర్ డివిజన్ సూర్యనగర్ కాలనీకి చెందిన చల్లా సతీష్(41) వ్యాపారి. శుక్రవారం ఉదయం 5 గంటల సమయంలో అతను భార్య సరితతో కలిసి సిటీకి వెళ్లేందుకు ఎల్.బి.నగర్ వైపు వెళ్లే బస్టాపులో నిల్చున్నారు. ఆ సమయంలో విజయవాడ వైపునుంచి అతివేగంగా వచ్చిన కారు(టిఎస్07 హెచ్‌జె5929)వారిని బలంగా ఢీకొట్టింది. ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన సతీష్‌ను సమీపంలోని ప్రైవేటు ఆసుపత్రికి తరలించగా... అతను అప్పటికే మృతిచెందినట్లు వైద్యులు తెలిపారు. గాయాలపాలైన సరితను స్థానికులు ఆసుపత్రికి తరలించారు. సరిత ఫిర్యాదు మేరకు పోలీసులు కేసునమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## అద్భుతంగా సాగిన 'చుక్కల పల్లకిలో సినీ సంగీత విభావరి

చిక్కడపల్లి, సెప్టెంబరు 9 ప్రభాతవార్త: సుబ్బు మ్యూజిక్ అకాడమి అధినేత, ప్రముఖ గాయకుడు శ్రీధరం రామసుబ్రహ్మణ్యం(సుబ్బు) ఆధ్వర్యంలో శుక్రవారం రాత్రి త్యాగరాయ గానసభలోని కళాసుబ్బారావు కళావేదికలో 'చుక్కల పల్లకిలో పేరుతో నిర్వహించిన తెలుగు, హిందీ సినీ సంగీత విభావరి అందరిని మంత్రముగ్దులను చేసింది. గాయనీ గాయకులు అర్చన వెంకటేశ్వరరావు, ఎన్.మురళీధర్, వేణుగోపాల్, టి.జగదీశ్, ఎంఎస్ఎన్.రావు, రవికిరణ్, డాక్టర్.ఎస్ఆర్వి.చారి, వెంకటేశ్వరరావు, అరుణ్‌కుమార్, ప్రవీణ్, లక్ష్మినారాయణ, డాక్టర్ సంపత్, సాయిరామ్, సత్యదీప్తి, లక్ష్మిభారతి, రాజశ్రీ, అనూష, ఉర్మిల, సిహెచ్.లలిత తదితరులు అద్భుతంగా గానం చేశారు. కార్యక్రమానికి అతిథులుగా త్యాగరాయ గానసభ అధ్యక్షుడు కళావిఎస్.జనార్ధనమూర్తి, స్వరకిన్నెర చింతలపూడి త్రినాథరావు, బండి శ్రీనివాస్ తదితరులు పాల్గొని గాయనీ గాయకులను సత్కరించారు. ట్రాక్స్‌పై జగన్నాధరావు సహకారాన్ని అందించగా వ్యాఖ్యాతగా ఎం.రమణాచారి వ్యవహరించారు.

## ఉద్యమమే ఊపిరిగా జీవించిన ప్రజాకవి కళాజీనారాయణరావు

చిక్కడపల్లి, సెప్టెంబరు 9 ప్రభాతవార్త: తెలంగాణ జీవిత చలనశీలి మన కాళోజీ నారాయణరావు అని తెలంగాణ గ్రంథాలయ పరిషత్ చైర్మన్ అయాచితం శ్రీధర్ అన్నారు. చిక్కడపల్లి శ్రీ త్యాగరాయ గానసభలో కళాసుబ్బారావు కళావేదికలో ప్రముఖ కవి, స్వాతంత్ర్య సమరయోధులు కాళోజీనారాయణ రావు జయంతి సభ గానసభ అధ్యక్షుడు కళావిఎస్. జనార్ధనమూర్తి అధ్యక్షతన జరిగింది. కాళోజీ చిత్రపటానికి నివాళులు అర్పించిన అనంతరం అయాచితం శ్రీధర్ మాట్లాడుతూ స్వాతంత్ర్య సమరయోధుడిగా, ఉద్యమకారుడిగా తెలంగాణ ప్రజలకు సుపరిచితుల న్నారు. నిజామ్ దమన నీతికి, నిరంకుశత్వానికి, అరాచక పాలనకు వ్యతిరేకంగా తన కలం ఎత్తాడన్నారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ నర్తకీ డాక్టర్ ఎస్పీ.భారతి, గాయనీ శ్రీలక్ష్మి, బండి శ్రీనివాస్ పాల్గొన్నారు.

## కాళోజీ ఆశయాలను స్ఫూర్తిగా తీసుకోవాలి : ప్రసన్న


కాళోజీ నారాయణకు నివాళులర్పిస్తున్న కార్పోరేటర్ లింగాని ప్రసన్న

అడ్డగుట్ట, సెప్టెంబర్ 9 ప్రభాతవార్త: తెలంగాణ, తెలుగు బాషాదినోత్సవాన్ని పురస్కరించుకొని శు క్రవారం అడ్డగుట్టలో తెలంగాణ ఉద్యమ స్ఫూర్తి కాళోజీ నారాయణ జయంతి వేడుకలకు ఆమె ముఖ్య అతిధిగా హాజరై ప్రసంగించారు. ఈ ససందర్భంగా లింగాని మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమ స్ఫూర్తి కలిగిన కాళోజీ నిజాం అరాక పాలనకు వ్యతిరేకంగా పోరాడిన గొప్ప వ్యక్తి అన్నారు. ఆయన ఆశయాలను ప్రతి ఒక్కరు స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ డైరెక్టర్ లింగాని శ్రీనివాస్, టిఆర్ఎస్ నాయకులు వసంత, మల్లేశ్, పొన్నాల రాజు, అమర్, పెండెం మనోహర్.వై.సత్తయ్య గౌడ్, మహ్మద్, గౌస్, ఇస్మయిల్, శివశంకర్, ప్రవీణ్ పాల్గొన్నారు.

## రుడామిస్త్రినగర్ వరదనీటి నాలా విస్తరించేలా చర్యలు

కుత్బుల్లాపూర్, సెప్టెంబరు 9 ప్రభాతవార్త : గత మూడు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలతో గాజులరామారం రొడామిస్త్రినర్‌పే వాసులు పడుతున్న ఇబ్బందులను తక్షణం పరిష్కారించాలని స్థానికులు చింతల్‌లోని ఎంఎల్ఏ కార్యాలయానికి పెద్దఎత్తున శుక్రవారం తరలివచ్చారు. ఈసంద్భంగా బస్తీ సంక్షేమ సంఘనాయకులు మక్సూద్అలీ వార్డు సభ్యులు వహీద్‌ఖురేశీల ఆధ్వర్యంలో ప్రజలు తాముఎదుర్కొంటున్న సమస్యలను శాసనసభ్యులు కె.పి.వివేకానంద్‌కు వివరించారు. స్థానికంగా వున్న వరదనీటి కాలువ చిన్నదిగా వుండటం, చెత్తాచెదారంతో ఆనాలా కూరుకు పోతుండటంతో చుట్టుపక్కల ఇళ్లలోకి వర్షపునీరు చేరుస్తూ తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నామని వారు వాపోయారు.ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్న తదనంతరం శాసనసభ్యులు వివేకానంద సంబందిత అధికారులతో వెంటనే చర్చించి నాలా విస్తరణకు కావాల్సి న చర్యలను వెంటనే చేపట్టాలని ఆదేశించారు.

## వేదికలపై నుంచి స్వాగతం


ఫీవర్ ఆస్పత్రి చౌరస్తాలో గణపతుల స్వాగతవేదికపై జాయింట్ సిపీ రమేష్‌రెడ్డి, మాజీ కార్పొరేటర్ గరిగంటి శ్రీదేవి రమేష్ తదితరులు

హైదరాబాద్, సెప్టెంబరు 9 ప్రభాతవార్త : గణనాథుడికి ఘనంగా వీడ్కోలు నిర్వహించారు. ఫీవర్ ఆస్పత్రి చౌరస్తాలో నల్లకుంట మాజీ కార్పొరేటర్ గరిగంటి శ్రీదేవిరమేష్ ఆధ్వర్యంలో గణనాథులకు స్వాగతం పలికేందుకు భారీ వేదిక ఏర్పాటు చేశారు. ఈ వేదికపై నుండి అంబర్‌పేట, తిలక్‌నగర్ మీదుగా వచ్చే గణనాథులపై పుష్పాలు చల్లుతూ స్వాగ తం పలికారు. ఈ సందర్భంగా వేదికపై బాలికల సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ఈ కార్యక్రమంలో జాయింట్ సిపీ రమేష్‌రెడ్డి, నల్లకుంట మాజీ కార్పొరేటర్ గరిగంటి శ్రీదేవిరమేష్, అంబర్‌పేట మాజీ కార్పొరేటర్ పులి జగన్, టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నేతలు ఎడ్ల సుధాకర్‌రెడ్డి, గరిగంటి రమేష్, తొలుపునూరి కృష్ణగౌడ్, నాగేష్‌గౌడ్, కె.మురళీకృష్ణ, జీవన్‌గౌడ్, నల్లకుంట డివిజన్ సీనియర్ నేతలు సిహెచ్ భగవాన్, రాజుగౌడ్, రవికుమార్, బాబు, ఈశ్వర్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## మీరాలంమండిలో వినాయక నిమజ్జనోత్సవం


నిమజ్జనోత్సవంలో పాల్గొన్న శ్రీ మహాంకాళేశ్వర మందిరం కమిటి చైర్మన్ గాజుల అంజయ్య

చార్మినార్, సెప్టెంబరు 9 ప్రభాతవార్త : పాతబస్తీ మీరాలం మండి శ్రీ మహాంకాళేశ్వర మందిరం ఆవరణలో ఏర్పాటు చేసిన మట్టి వినాయక విగ్రహానికి శుక్రవారం వేద పండితుల మధ్య అత్యంత భక్తి శ్రద్ధలతో, నిమజ్జనోత్స వం జరిగింది. ఈ పూజ కార్య క్రమంలో దేవాలయం కమిటి చైర్మన్ గాజుల అంజయ్య, మధుసూధన్ యాదవ్, అనంతోజు హంసరాజ్, గాజుల రాహుల్‌తో పాటు పలువురు పాల్గొన్నారు.

## పలుకుబడుల బాషకై పరితపించిన వ్యక్తి కాళోజీ

చిక్కడపల్లి, సెప్టెంబరు 9 ప్రభాతవార్త: నిత్యం పలుకుబడుల బాషకై పరితపించిన వ్యక్తి కాళోజీ అని తెలంగాణ సాహితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.ఆనందాచారి పేర్కొన్నారు. బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞానకేంద్రంలో తెలంగాణ సాహితి రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో కాళోజీ నారాయణరావు జయంతి సభ కమిటీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు తంగిరాల చక్రవర్తి అధ్యక్షతన జరిగింది.


ప్రసాదాలను అందచేస్తున్న అయ్యప్పసేవాసేమితి ప్రతినిధులు

## వాజ్‌పాయ్‌నగర్ సమస్యల పరిష్కారానికి తక్షణ చర్యలు

**శాసన సభ్యులు కె.పి.వివేకానంద**


వాజ్‌పాయ్‌నగర్ లో వర్షపునీటి ఇబ్బందులను శాసనసభ్యులు వివేకానందకు వివరించి వినతిపత్రం సమర్పిస్తున్న యువజన విభాగం అధ్యక్షులు దూదిమెట్ల సోమేశ్‌యాదవ్, కృష్ణయాదవ్ తదితరులు

కుత్బుల్లాపూర్, సెప్టెంబరు 9 ప్రభాతవార్త : కుత్బుల్లాపూర్ డివిజన్ పరిధిలోని వాజ్‌పాయ్ నగర్‌లో గతరాత్రి కురిసిన భారీ వర్షానికి ఇళ్లలోకి, వీధిలోని వర్షపునీరు చేసి తీవ్ర ఇబ్బందుకు గురవుతున్నందున తక్షణం తమను ఆదుకోవాలని టిఆర్ఎస్ యవజన విభాగం అధ్యక్షుడు దూదిమెట్ల సోమేశ్‌యాదవ్ ఆధ్వర్యంలో వాజ్ పాయ్‌నగర్ వాసులు కుత్బుల్లాపూర్ శాసనసభ్యులు కె.పి.వివేకానంద్‌కు మొరపెట్టారు. గతరాత్రి కురిసిన వర్షానికి ఇంట్లోని బియ్యం, తిరుబండారాలతోపాటు వస్తువులన్ని తడిసి ముద్దయ్యాయని, వీధుల్లో కనీసం నిలుచోలేని పరిస్థితి నెలకొందని స్థానికులు మొరపెట్టుకున్నారు. గతంలోనూ కురిసిన వర్షాలకు అనేక ఇబ్బందుకు గురై ప్రభుత్వానికి విజ్ఞప్తిచేసినట్లువారు ఆవేదన వ్యక్తంచేశారు.వెంటనే స్పందించిన శాసనసభ్యులు కె.పి.వివేకానంద్ సంబందిత అధికారులను ఫోన్‌లో సంప్రదించి స్థానికంగా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్యలు తీసుకుని ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా తగుచర్యలు చేపట్టాలని హామీఇచ్చారు.కార్యక్రమంలో డివిజన్ టిఆర్ఎస్ నాయకులు డి.కృష్ణయాదవ్, స్థానిక మహిళలు పెద్దఎత్తునపాల్గొన్నారు.

## ఆత్మరక్షణ కోసం కరాటే నేర్చుకోవడం ఎంతో అవసరం

**సినీ నటుడు లెజెండ్ డాక్టర్ సుమన్ తల్వార్**


జాతీయ కరాటే ఛాంపియన్‌షిప్ ట్రోఫిని బ్రోచర్‌ను ఆవిష్కరిస్తున్న ప్రముఖ సినీ నటుడు లెజెండ్ డాక్టర్ సుమన్ తల్వార్

యూసుఫ్‌గూడ, సెప్టెంబర్ 9, ప్రభాతవార్త : ఆత్మరక్షణ కోసం కరాటే నేర్చుకోవడం ఎంతో అవసరం అని మహిళలు మనోధైర్యం నింపేందుకు ఆత్మస్థైర్యం కోసం ఈ కరాటే ఎంతో తోడ్పడుతుందని ప్రముఖ సినీ నటుడు లెజెండ్ డాక్టర్ సుమన్ తల్వార్ అన్నారు. ఈసం దర్భంగా జరిగిన కార్యక్రమంలో జాతీయ కరాటే ఛాంపియన్‌షిప్ ట్రోఫిని బ్రోచర్ని ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరు ఆత్మస్థైర్యంనింపే విధంగా శారీరక దారిద్ర్యం కలిగి ఉండేలా ఈ మార్షల్ ఆర్ట్స్ అనేది ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. అందరూ దేశవ్యాప్తంగా సమైక్యంగా ఉండాలని సదురుద్దేశ్యంతో ఈ జాతీయ స్థాయి కరాటే పోటీలను నిర్వహిస్తున్నామని ఆయన పేర్కొన్నారు. ఈనెల 18వ తేదీన యూసుఫ్ గూడ కోట్ల విజయభాస్కర్‌రెడ్డి ఇండోర్ స్టేడియంలో జాతీయ కరాటే ఛాంపియన్‌షిప్ పోటీలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. చీఫ్ ఆర్గనైజర్ మాస్టర్ బూడిద సైదులు ఆధ్వర్యంలో నిర్వహిస్తుండగా, నిర్వాహకులు పిఆర్ కన్‌స్ట్రక్షన్స్ సీఈవో ఈ ప్రభాకర్ గౌడ్ గెలిచిన విజేతలకు ప్రధానం చేయనున్నట్లు తెలిపారు.

## ఉరివేసుకొని యువకుడి ఆత్మహత్య


ఆత్మహత్య చేసుకున్న ధనేష్ సాహు (ఫైల్‌ఫోటో)

గచ్చిబౌలి, సెప్టెంబరు 9 ప్రభాతవార్త : బ్రతుకుదెరువు కోసం నగరానికి వలస వచ్చిన యువకుడు తాను నివాసం ఉంటున్న ఇంట్లో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. రాయదుర్గం పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకున్న ఈ సంఘటనకు సంబంధించిన వివరాలు పోలీసుల కథనం ప్రకారం.. ఛత్తీస్‌ఘడ్ రాష్ట్రం బిలాస్‌పూర్ జిల్లా పరిధిలోని ఉజ్వల్ నగర్‌కు చెందిన రామావతార్ సాహు దంపతులకు ముగ్గురు కుమార్తెలు, ఓ కుమారుడు ఉన్నారు. ఇద్దరు పెద్దకుమార్తెల పెళ్లిలు జరుగగా మూడవ కుమార్తె గోపికా సాహు, అందరికంటే చిన్నవాడైన కుమారుడు ధనేష్ సాహు(22)లు గత రెండు సంవత్సరాల క్రితం బ్రతుకుదెరువు కోసం నగరానికి వలస వచ్చారు. గోపికా సాహు అయ్యప్ప సొసైటీలోని ఓ హాస్టల్‌లో నివాసం ఉంటూ సాఫ్ట్‌వేర్ ఉద్యోగిగా పని చేస్తుండగా, తమ్ముడు ధనేష్ సాహు గచ్చిబౌలి అంజయ్యనగర్‌లో మరికొంతమంది స్నేహితులతో కలిసి ఓ గదిలో నివాసం ఉంటూ హాలిడే ఇన్ ఎక్స్‌ప్రెస్ హోటల్‌లో పనిచేస్తున్నాడు. కాగా ధనేష్ సాహు గత రెండు రోజులుగా అనారోగ్యంతో బాధపడుతుండగా, ఉద్యోగానికి వెళ్లకుండా గదిలోనే ఉంటున్నాడు. కాగా శనివారం గదిలో ఉండే తోటి స్నేహితులు ఉద్యోగాలకు వెళ్లగా, ధనేష్ సాహు ఒక్కడే గదిలో ఉన్నాడు. ఉదయం 10 గంటల ప్రాంతంలో గదిలో ఉన్న సీలింగ్ ఫ్యాన్‌కు నైలాన్ తాడుతో ఉరివేసుకొని ధనేస్ సాహు ఆత్మహత్య చేసుకున్నాడు. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు.

## గణపతి పూజ.. కుంకుమార్చన


ప్రత్యేక పూజల్లో పాల్గొన్న కార్పోరేటర్ రోజాదేవి

కెపిహెచ్‌బి కాలనీ, సెప్టెంబర్ 9, ప్రభాతవార్త : వివేకానందనగర్ డివిజన్ పరిధిలోని వెంకటేశ్వరనగర్ 33 బ్లాక్ మల్లికార్జున వెల్ఫేర్ అసోసియేషన్ శ్రీ గణేష్ యూత్ అసోసియేషన్ ఆల్విన్‌కాలనీ ఫేస్ 2, కమల ప్రసన్న నగర్, కూకట్‌పల్లి డివిజన్ దీనబంధు కాలనీ రోడ్ నెంబర్ 9లో వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకుని ఏర్పాటు చేసిన వినాయక మండపం వద్ద నిర్వహించిన పూజా కార్యక్రమంలో వివేకానందనగర్ డివిజన్ కార్పోరేటర్ మాధవరం రోజాదేవి రంగారావు ముఖ్య అతిథిగా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమంలో భక్తులకు అన్న ప్రసాదాలు వడ్డించారు. ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ అడిషనల్ పిఎస్ వెంకటకృష్ణ, మాజీ కార్పోరేటర్ మాధవరం రంగారావు, డివిజన్ అధ్యక్షుడు సంజీవరెడ్డి, గొట్టిముక్కల పెద్ద భాస్కరరావు, కాలనీవాసుల భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## రూ.లక్షలు పలికిన గణపయ్య లడ్డూలు


మంచిరేవులలో రూ.7.లక్షల 11.వేలకు లంబోదరుడి లడ్డూను దక్కించుకున్న మాజీ సర్పంచ్ మేకల ప్రవీణ్ యాదవ్

నార్సింగి, సెప్టెంబర్ 9 ప్రభాతవార్త : గండిపేట్ మండలంలోని గణపయ్యల లడ్డూలు రూ.లక్షల్లో పలికాయి. రియల్ ఎస్టేట్ వ్యాపారులు, ప్రజా ప్రతినిధులు, రాజకీయ నాయకులు పోటా పోటీగా వినాయకుడి లడ్డూ వేలం పాటలో పాల్గొని కైవసం చేసుకున్నారు. మణికొండలోని నవజోనయతి యువజన సంఘం వినాయకుడి లడ్డూను బుద్దోలు శ్రీధర్ రూ.9.లక్షల 29.వేలకు వరుసగా ఐదోసారి దక్కించుకున్నాడు. మంచిరేవుల గ్రామంలోని గణపతి లడ్డూను నార్సింగి మార్కెట్ కమిటీ వైస్ ఛైర్మన్, మాజీ సర్పంచ్ మేకల ప్రవీణ్ యాదవ్ రూ.7.లక్షల 11.వేలకు దక్కించుకొని, వరుసగా ఆరోసారి లడ్డూను కైవసం చేసుకున్నాడు. అలాగే ఖానాపూర్‌లోని ఆంజనేయ వరసిద్ది వినాయక మండపంలోని లంబోదరుడి లడ్డూను రూ.6.లక్షల 72వేల 216కు కౌన్సిలర్ గున్నాల అమరేందర్‌రెడ్డి దక్కించుకున్నారు. వివేకానంద యూత్ ఆధ్వర్యంలో ప్రతిష్టించిన గణపతి లడ్డూను రూ.4,55,000లకు దక్కించుకున్నారు. మహిమాన్విత గణపతి లడ్డూను భక్తజనం పోటీలు పడి దక్కించుకున్నారు. గణపతి మండపాల వద్ద నిర్వాహ కులు పోటా పోటీగా అన్నదానాలు చేయడంతో పాటు లడ్డూ వేలంను కూడా పోటా పోటీగానే చేశారు.

## భక్తిశ్రద్దలతో వినాయ విగ్రహాల నిమజ్జనం

బేగంబజార్, సెప్టెంబర్ 9 ప్రభాతవార్త: గత తొమ్మిది రోజులపాటు పూజలందుకున్న గణనాధునికి అశేష భక్త జనం ఘనంగా వీడ్కోలు పలికారు. సుందరంగా అలకరించబడిన వాహనాలపై భక్తిశ్రద్దలతో వినాయ విగ్రహాలను నిమజ్జనానికి ట్యాంక్‌బండ్‌కు తరలివెళ్లాయి. మేళతాళాలు,యువత కేరింతలు,నృత్యాల నడుమ ఊరేగింపులు సాగాయి. సనాతన ధర్మ విశిష్టతను తెలుసుకుని నేడు ప్రపంచం సన్మాతన ధర్మం వైపు పరుగులు తీస్తుందని వాసుగ్రూప్ అధినేతలు బెజ్గామ్ శ్రీనివాస్,రమేష్‌లు తెలిపారు. నిమజ్జనోత్సవాన్ని పురస్కరించుకుని వాసుగ్రూపు ఆధ్వర్యంలో భక్తులకు ప్రసాదాలు,మంచినీరు అందచేశారు.తల్లిదండ్రులు తమ పిల్లలను బాల్యం నుంచే సనాతనధర్మం వైపు అవగాహన కల్పించాలన్నారు.ఈకార్యక్రమంలో అరవింద్,అభినయ్, అనిష్,గంగిశెట్టిశివరామకృష్ణ,నాగేందర్,విజయ్‌కుమార్,నరేష్,రవిప్రసాద్ తదితరులు పాల్గొన్నారుబేగంబజార్ ఎపిసిపిడిసిఎల్ఇంజనీర్లు నెహ్రూనాయక్,సంపత్,ఎఇలు కూడా విద్యుత్ అంతరాయం కలుగకుండా విద్యుత్ సరఫరాను అందచేశారు.

## సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి


టోలిచౌకి లేబర్ అడ్డా వద్ద కార్మికులకు అవగాహన

మెహిదీపట్నం, సెప్టెంబర్ 9, ప్రభాతవార్త : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశ పెడుతున్న సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకొని అభివృద్ధి చెందాలని తెలంగాణ లీగల్ సెల్ అథారిటీ స్పెషల్ సెల్ సభ్యులు పత్తిపురపు రామారావు కోరారు. శుక్రవారం టోలిచౌకి లేబర్ అడ్డా వద్ద కార్మికులకు ఈశ్రమ్ కార్డు, ప్రభుత్వ సంక్షేమ పథకాలను అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించి మాట్లాడారు. అసంఘటిత కార్మిక రంగంలో పనిచేస్తున్న కార్మికులందరికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశ పెడుతున్న సంక్షేమ పథకాలపై అవగాహన లేకపోవడంతో వాటిని సద్వినియోగం చేసుకోలేక పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. నిరక్ష్యరాస్యులుగా ఉన్నటువంటి కార్మికులందరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలపై అవగాహన కల్పించేందుకు ఇటువంటి కార్యక్రమాలను నగరంలోని లేబర్ అడ్డాల వద్ద నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వం వాటిని త్వరితగతిన ఏర్పాటు చేయాలని కోరారు. ఆయన వెంట సరోజ, భాస్కర్ కార్మికులు పాల్గొన్నారు.

## హైదర్‌నగర్ టిఆర్ఎస్ నేత ప్రత్యేక పూజలు


వేలంపాటలో దక్కించుకున్న లడ్డుతో సత్యంగౌడ్

కెపిహెచ్‌బి కాలనీ, సెప్టెంబర్ 9, ప్రభాతవార్త : వినాయక నవ రాత్రి ఉత్సవాల్లో భాగంగా హైదర్‌నగర్ డివిజన్ పరిధిలోని పిఎన్ఆర్ స్పైరా అపార్ట్‌మెంట్స్ రెసిడెన్సీలో గల మండపం వద్ద టిఆర్ఎస్ సీనియర్ నాయకులు కూన సత్యం గౌడ్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం జరిగిన లడ్డు వేలంపాటలో పాల్గొని ఒక లక్ష ఇరవై ఒకవేల రూపాయలకు సత్యంగౌడ్ లడ్డు కైవసం చేసుకున్నారు. ఈ సందర్భంగా మండ నిర్వాహకులు సత్యంగౌడ్‌ను ఘనంగా సన్మానించారు.

## లక్షల మెదళ్ల కదలిక కాళోజీ

**ఒయు వైస్ చాన్స్‌లర్ ప్రొ. రవీందర్ యాదవ్**


ఒయులో కాళోజి చిత్రపటానికి నివాళులర్పిస్తున్న వైస్ చాన్స్‌లర్ ప్రొ.రవీందర్ యాదవ్

తార్నాక, సెప్టెంబర్ 9 ప్రభాతవార్త: అక్షర రూపం దాల్చిన ఒక సిరా చుక్క లక్షల మెదళ్లకు కదలిక అనే కాళోజీ స్ఫూర్తితో ముందుకు సాగాలని ఓ.యూ వైస్ చాన్సలర్ ప్రొ. రవీందర్ యాదవ్ పేర్కొన్నారు. ఓ.యూ ఎస్సీ,ఎస్టీ,బిసి, మైనార్టీ సెల్ ఆధ్వర్యంలో శుక్రవారం ఓ.యూ పరిపాలనా భవనంలో కాళోజీ జయంతి వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా వైస్ చాన్సలర్ కాళోజీ చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. తెలంగాణ ప్రజల గొడవను తన గొడవగా చేసుకొని నాగొడవ అనే గ్రంథం ద్వార ప్రజల బాదను ఆర్తిని వివరించారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఓ.యూ ఎస్టీ, ఎస్టీ సెల్ డైరెక్టర్ ప్రొ.మంగు నాయక్, యూజీసీ డీన్ ప్రొ. మల్లేశం, ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ ప్రొ. శ్రీరాం వెంకటేష్, వైస్ ప్రిన్సిపల్ చంద్రశేఖర్, ఐక్యూఏసీ డైరెక్టర్ ఎం.శ్రీనివాస్, జాయింట్ రిజిస్రార్ట్ రాములు, అధ్యాపకులు, ఉద్యోగులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## రైలుఢీకొని ఒకరు, రైలుకిందపడి ఒకరు మృతి

నాంపల్లి, సెప్టెంబరు 9 ప్రభాతవార్త : నాంపల్లి (హైదరాబాద్) జీఆర్‌పి పరిధిలో పట్టాలు దాటుతుండగా గుర్తుతెలియని రైలు ఢీకొని ఒక గుర్తుతెలియని వ్యక్తి మృతి చెందాడు. హైదరాబాద్ జీఆర్‌పి హెడ్‌కానిస్టేబుల్ పి.నరసింహారావు తెలిపిన వివరాల్లోకి ప్రకారం.. సనత్‌నగర్ భరత్‌నగర్ రైల్వేస్టేషన్ల మధ్య కిలోమీటర్ల నంబరు 174/28-30 వద్ద డౌన్‌లైన్‌లో వేగంగా వస్తున్న రైలును గమనించక పట్టాలు దాటుతున్న వ్యక్తిని ప్రమాదవశాత్తు రైలు ఢీకొని తీవ్రగాయాలతో అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడి వయస్సు 65 సంవత్సరాలు. ఎత్తు 5.6 అడుగులు, కోల ముఖం, నలుపు తెలుగు జుట్టు, ఛాతీ ఎడమవైపు పుట్టుమచ్చ ఉంది. మృతుడు నీలం ఆరంజ్‌రంగు ఫుల్‌హ్యాండ్స్ షర్టు, తెల్లరంగు బనియన్, నల్లరంగు డ్రాయర్, చారల లుంగీ ధరించి ఉన్నాడు. మృతదేహానికి పంచనామా చేసి, కేసు నమోదుచేసి ప్రభుత్వ ఉస్మానియా ఆస్పత్రికి తరలించి పోస్టుమార్టం అనంతరం మార్చురీలో భద్రపరిచారు. మృతుడి సంబంధీకులు పూర్తి వివరాలకు నాంపల్లి హైదరాబాద్ జీఆర్‌పి ఫోన్ నంబరు 040-23202238 లేదా హెడ్‌కానిస్టేబుల్ పి.నరసింహారావు మొబైల్ నంబరు 9000394635లో సంప్రదించవచ్చును.

**రైలు నుండి కిందపడి యువకుడు మృతి..** మరో దుర్ఘటనలో శుక్రవారం ఉద యం ఫతేనగర్ సనత్‌నగర్ రైల్వేస్టేషన్ల మధ్య కిలోమీటర్ల నంబరు 175/31-33 వద్ద గుర్తుతెలియని రైలులో నుండి కిందపడి ఢీకొని తీవ్ర గాయాలతో ఒక యువకుడు అక్కడికక్కడే మృతిచెందాడు. మృతుడు వయస్సు 20-25 సంవత్సరాలు. మృతుడు ఎత్తు 5.6 అడుగులు. లేత బిస్కెట్‌రంగు ఫుల్‌లాల్చీ, తెల్లరంగు పైజామా ధరించి ఉన్నాడు. గొంతుదగ్గర పుట్టుమచ్చ ఉంది. మృతుడి శవానికి పంచనామా జరిపి, ఉస్మానియా ప్రభుత్వ ఆస్పత్రిలో పోస్టుమార్టం అనంతరం మార్చురీలో భద్రపరిచినట్లు తెలిపారు. పై రెండు కేసుల్లో మృతుల సంబంధీకులు ఎవరైనా ఉంటే పూర్తి వివరాల కోసం జీఆర్‌పి నాంపల్లి రైల్వే పోలీసుస్టేషన్ నంబరు 040-23202238లో లేదా హెడ్‌కానిస్టేబుల్ ఆర్.శ్రీనివాసులు మొబైల్ నంబరు 9848343544లో సంప్రదించవచ్చునని తెలిపారు.

## మున్సిపల్ శానిటేషన్ సిబ్బందిపై దాడి చేసిన బెల్టుషాపు నిర్వాహకుడు


గాయాలను చూపిస్తున్న మున్సిపల్ కార్మికులు

పేట్‌బషీరాబాద్, సెప్టెంబర్ 9 ప్రభాతవార్త: విధి నిర్వహణలో ఉన్న మున్సిపల్ శానిటేషన్ సిబ్బందిపై ఓ బెల్ట్‌షాపు నిర్వాహకుడు విచక్షణా రహితంగా దాడి చేసి తీవ్రంగా గాయపరచిన సంఘటన శుక్రవారం పేట్‌బషీరాబాద్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీకి చెందిన బెల్ట్‌షాపు నిర్వహకుడు మండల కృష్ణంరాజు గుండ్లపోచంపల్లి మినీట్యాంక్‌బండ్ సమీపంలోని ప్రభుత్వ స్థలంలో అక్రమంగా షెడ్డు నిర్మాణం చేపట్టాడు. ఈ విషయం స్థానిక కమిషనర్ దృష్టికి రావడంతో కూల్చివేతలు చేపట్టాలని టౌన్‌ప్లానింగ్ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. కమిషనర్ ఆదేశాలతో ప్రభుత్వ స్థలంలో అక్రమంగా నిర్మించిన షెడ్డును శుక్రవారం టౌన్ ప్లానింగ్ అధికారులు కూల్చివేశారు. అనంతరం కూల్చిన షెడ్డు విడిభాగాలను తొలగించడానికి వెళ్ళిన శానిటేషన్ సిబ్బంది ఐదుగురు పి.సంతోష్, నర్సింగరావు, భూషణం, జంగం, సాయిలుపై బెల్ట్‌షాపు నిర్వాహకుడు కర్రతో విచక్షణారహితంగా దాడి చేసి కులం పేరుతో దూషించి విధులకు ఆటంకం కలిగించాడు. అధికారులు కూల్చిన షెడ్డు మాత్రమే కాకుండా పక్కన మరో రెండు షెడ్లు అక్రమంగా ఏర్పాటు చేసి వాటిలో బెల్టుషాపులను నిర్వహిస్తున్నాడని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఈ మేరకు బాధిత కార్మికులు ఇచ్చిన ఫిర్యాదుతో కేసు నమోదు చేసుకున్న పేట్‌బషీరాబాద్ పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

**కృష్ణంరాజు కఠినంగా శిక్షించాలి: టీఆర్ఎస్‌కేవి..** విధినిర్వహణలో ఉన్న మున్సిపల్ సిబ్బందిపై విచక్షణారహితంగా దాడి చేయడమే కాకుండా కులం పేరుతో దూషించి విధులకు ఆటంకం కలిగించిన మండల కృష్ణంరాజును కఠినంగా శిక్షించాలని టీఆర్ఎస్‌కేవీ రాష్ట్ర అధ్యక్షుడు రాంబాబుయాదవ్ డిమాండ్ చేశాడు. భాదిత కార్మికులను పేట్‌బషీరాబాద్ పోలీస్ స్టేషన్ వద్ద పరామర్శించి తగిన చర్యలు తీసుకోవాలని పోలీసు అధికారులకు ఫిర్యాదు చేశాడు.

## బ్యాండ్ మేళాలు.. అశేష జనవాహిని మధ్య ఊరేగింపు


శివుడు నంది వినాయక విగ్రహాలను ఊరేగింపు


వినాయకులకు స్వాగతం పలికిన టిఆర్ఎస్ నాయకులు గడ్డం అశీష్‌కుమార్‌యాదవ్,మీసాల క్రాంతి

ప్రభాతవార్త, అబిడ్స్ ప్రతినిధి: తొమ్మిది రోజులపాటు మండపాలలో భక్తి శ్రద్దల మధ్య పూజలు అందుకున్న విఘ్నేశ్వరుడు పదవ రోజు ఊరేగింపుగా ఆటపాటలు, బ్యాండ్ మేళాల మధ్య అట్టహాసంగా అశేష జనవాహిన్ని మధ్య ప్రశాంతగా నిమజ్జనోత్సవం జరిగింది. ఎలాంటి భయాందోళనకు గురికాకుండా నగరవాసులు పెద్ద సంఖ్యలో నిమజ్జనోత్సవంలో పాల్గొన్ని ఘనంగా వీడ్కోలు పలికారు. ఉదయం నుంచే మంద కొడిగా సాగిన ఊరేగింపు మధ్యాహ్నం మూడు గంటల తరు వాత పుంజుకుంది. పాతనగరంనుంచి మొదలుకుని అఫ్జల్‌గంజ్‌ల మీదుగా ఇటు చాదర్‌ఘాట్ వైపునుంచి,నాంపల్లి కేర్ ఆసుప్రతి వైపునుంచి ఊరేగింపుగా చిన్న వినాయకులను మొదులుకుని భారీ వినాయకులు సైతం ఎంజె మార్కెట్ చౌరస్తా వద్ద భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి వేసిన భారీ వేధికనుంచి స్వాగతం పలికారు.

**ఆయా విభాగాల అధికారులు ఏర్పాట్లు..** భక్తుల సౌకర్యార్థం,పోలీసు,జిహెచ్ఎంసి, జలమండలి, విద్యుత్, వైద్య తదితర విభాగాలు ప్రత్యేకంగా శిభిరాలను ఏర్పాటు చేశాయి.ఇందులో ముఖ్యంగా జలమండలి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మంచినీటి సౌకర్యం ప్రజలకు ఎంతగానో ఉప యోగ పడింది. అలాగే విద్యుత్‌శాఖ సిబ్బందికూడా విగ్రహాల నిమజ్జనం సందర్భంగా ఎటువంటి ప్రమాదాలు జరగకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవడమే కాకుండా ఎప్పటికప్పుడు పరిస్థితిపై నిఘాను ఏర్పాటు చేశారు. పోలీసు శాఖ కూడా సిబ్బందిని మోహరింప చేసి ఊరే గింపులో సంఘ విద్రోహక శక్తులు చొరబడికుండా ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశారు.నిమజ్జన కార్యక్రమంలో యువతీయువకుల కోలాహలం ఆకర్షణగా నిలిచింది.


**IN THE COURT OF THE HON'BLE III ADDL. DISTRICT JUDGE, RANGA REDDY DISTRICT AT :: L.B. NAGAR**
**O.S.No.312 OF 2019**

**B. Venkata Narshima Goud** ...Plaintiff
And
**Vangala Yadagiri Reddy & others** ...Defendants

To,
1) **B. Pavan** S/o B. Pandu, R/o H.No.2-63/2/110, Bhavani Nagar, Mallapur, Ranga Reddy District, T.S.
2) **B. Surender Kumar** S/o B. Pandu, R/o H.No.3-2-63/2/110, Bhavani Nagar, Mallapur, Ranga Reddy District, T.S.
3) **B. Praveen Kumar** S/o K. Anjaiah, R/o H.No.11-15-29/1, Doctors Colony, Saroor Nagar, Ranga Reddy District, T.S.
...Defendant No.3,4,6

Please take notice that, the Plaintiff has filed the above Suit before the Hon'ble III Addl. District Judge, Ranga Reddy District at L.B. Nagar against Defendant No. 3,4,6, and the above matter is posted to 12.09.2022 at 10.30 A.M. for your appearance in the above said Suit, if you are fail/s to attend the above Court on the above said date, the matter will be heard and decided against Defendant No.3,4,6.

//BY ORDER OF THE COURT//
**Sd/- J. RAJESWAR, Advocate**
H.No.20-112/A, Road No.4, Sharada Nagar, Ranga Reddy District, Hyderabad-500060
**Cell No: 9346468920**

**IN THE COURT OF THE HON'BLE XXIV ADDITIONAL CHIEF JUDGE COURT CITY CIVIL COURT AT: HYDERABAD**
**A.S. No.98 of 2022**
**NOTICE**

The public in general are hereby informed that my client Miss Pramila Bai alias Pramila d/o. Narayan Singh, Aged about 66 years, Occ: Household, R/o. H.No.13-5-164/3, LK Nagar, Amlapur, Karwan, Asifnagar, Hyderabad had filed suit for declaration to declare her as sole legal heir of her deceased brother late Raja Singh s/o. Narayan singh @ Nara Singh who died on 01-09-2017. That the said suit for declaration vide O.S. No.248 of 2021 filed before the XVII Additional Senior Civil Judge, City Civil Court at Hyderabad was dismissed through Judgment and Decree dated 10-12-2019. That my client Pramila Bai @ Pramila has preferred appeal against the said Judgment and Decree vide A.S. No.98 of 2022 before The Hon'ble XXIV Additional Chief Judge Court, City Civil Court, at Hyderabad. The said appeal stands posted on 28-09-2022, as such if anyone has any claim in the above case then the person is hereby called upon to be present on the said date at 10:30 am without fail. If not then further steps will be taken and the case will be decided as per rules.

//By Order of the Court//
**KATIKA RAVINDER REDDY**
**ROHIT MODI**
**ADVOCATES**
O/o.11-52/1, Pragathi Nagar, Gaddiannaram, Hyderabad.
**Ph.No.98489-33608**

**IN THE COURT OF THE HON'BLE PRL.DISTRICT JUDGE: R.R. DISTRICT AT: L.B NAGAR**
**G.W.O.P. No.283 OF 2022**

**Between:-**
1.Smt. Buddhareddy Aswani , W/o. Late Venkata Rami Reddy, Aged about 34 years, Occ. Housewife.
2. Buddhareddy Naveen Reddy S/o. Late Venkata Rami Reddy, Aged about 15 years, Occ: Student, Both are R/o. Plot No.49, Padmavathi Nagar Colony, Vanasthalipuram, Hyderabad. N/o: Gundlapalli, Nakarikallu, Guntur, Andhra Pradesh (Petitioner No.2 being a minor, Represented by his natural Guardian mother i.e., Petitioner no.1)
...Petitioners
**AND**
All Concerned
...Respondents

**NOTICE TO ALL CONCERNED**
Please take notice that in the above matter the Petitioner had filed case against you (All concerned) and the same is posted for your appearance on 14-09-2022. You are advised to appear on 14-09-2022 at 10.30 A.M. before the said court either in person or through an Advocate filing which, the case will be decided Exparty.

**SUIT SCHEDULE PROPERTY**
All that the half share of each the petitioners of the minor children by name B.Naveen Reddy in the property being open Land bearing Plot No.18, admeasuring 198 sq. yards or its equivalent 165.55 sq. Meters in Sy. No.71/E, Part Situated at Munuganoor village and Thurkayamjal Muncipality Abdullapurmet Revenue Mandal, Ranga Reddy District. The deed of purchase was registered with the District Registration Ranga Reddy (East), Sub-District Vanasthalipuram, and is bounded by North: Plot No. 19, South: Plot No. 17, East: 25 ft Wide Road, West: Neighbor's Land.

//BY THE ORDER OF THE COURT//
**VEERA BABU GANDU**
**V.ANDEEP KUMAR**
Advocates
Off: Plot No. 1, H.No.2-63/1, Thulasivanam Colony, Munaganoor (V), Abdullapurmet (M), R.R.District. Pin: 501 505
**Cell: 9030088996 ,9603636247**
Counsel for Petitioners.

**IN THE COURT OF II ADDL JUNIOR CIVIL JUDGE: MEDCHAL MALKAJIGIRI DISTRICT: UPPAL:AT HASTINAPURAM**
**OS.NO.240 OF 2021**

**Between:-**
Y.Lalitha & another ...Plaintiffs
**AND**
K.Rama Krishna Reddy & Others ...Defendants

To
D2) M.Bhoopal Reddy, S/o. M.Anji Reddy, R/o. H.No.1-53, Venkat Reddy Nagar, Ramanthapur, Hyderabad.
D3) Ch. Srinivas, S/o. Ch. Narsimhulu, R/o. H.No.1-6-212/ 65/107/ 35, Gangaputra Colony, Zamistanpur, Hyderabad.

Take Notice that the plaintiffs filed the above suit for perpetual injunction against you & others. You are arrayed as Deft Nos.2 & 3. The above suit stands Posted on **27.09.2022 at 10.30 A.M.**, for your appearance either through in person or advocate. If you fail to appear on that day the matter will be decided in you absence.
(By Order of the Hon'ble Court)
**Sd/-T.RADHAKISHAN RAO**
Advocate
Plot No.26, Road No.2, Arunodaya Colony, Nagole, Hyderabad 68

